
బుధవారం 18 ఫిబ్రవరి 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**'అలాంటి ఎమ్మెల్యేలను రీకాల్ చేయాలి'**

- వివరాలు 3 లో..

● వినమ్ర ఆహ్వానం



దేశ ప్రథమ పౌరురాలు, భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాదరంగా ఆహ్వానించారు రాష్ట్ర ప్రథమ పౌరుడు, గవర్నర్ అబ్దుల్ నజీర్. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ -2026లో పాల్గొనేందుకు ఢిల్లీనుంచి భారతీయ వాయుసేన ప్రత్యేక విమానంలో బయలుదేరిన ముర్ము.. విశాఖ నేవల్ ఎయిర్ స్టేషన్ ఐఎన్ఎస్ డేగాలో దిగారు. నేటినుంచి అట్టహాసంగా ఐఎఫ్ఆర్ మొదలుకానుంది.

3

# మీరే ఈ దేశపు హీరోలు



- ప్రాణదాతలు కనుకే.. వైద్యులకు అంతటి గౌరవం
- నమ్మకమే విధి నిర్వహణగా.. సేవలందించండి
- గిరిజన, పల్లెల్లోని సవాళ్లపై అవగాహన పెంచుకోండి
- లాభాపేక్షతో కాదు, మానవత్వంతో సేవచేయండి
- మీ స్పర్శే.. రోగికి కొండంత భరోసా..
- విధి నిర్వహణలో నైతికత విస్మరించొద్దు
- మంగళగిరి ఎయిమ్స్ స్నాతకంలో మంత్రి లోకేష్ పిలుపు

2

## నేటినుంచి శనగల కొనుగోళ్లు ప్రారంభం



- 15 రోజుల్లోనే రైతులకు నగదు చెల్లింపులు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

9

## చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు



- బిల్‌గేట్స్ ప్రశంసలు రాష్ట్రానికి గర్వకారణం
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

- వివరాలు 7 లో..

● తమరి రాక మాకెంతో సంతోషం కదండి..



విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.. కూటమి భాగస్వామ్యపక్షాల ప్రతినిధులతో నిర్వహిస్తోన్న ఆత్మీయ ఆతిథ్య విందులో భాగంగా మంగళవారం కడప, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల ప్రతినిధులు హాజరయ్యారు. ఇంట్లో శుభకార్యంలా సంప్రదాయబద్ధంగా సాగిన కార్యక్రమం ఆహ్లాద వాతావరణంలో సాగింది.

4




వార్షిక బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఇటు అసెంబ్లీలో, అటు మండలిలో వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు -మంత్రులు స్పష్టమైన, సమర్థవంతమైన సమాధానాలిచ్చారు. శాసనసభలో విద్య, ఐటీ మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. ఐదేళ్ల వైసీపీ హయాంలో చదువును చంపేశారని, అసమర్థ విధానాలతో గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో బాల బాలికలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. వన్ క్లాస్ -వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచామన్నారు. రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు ప్రకటించారు. కల్తీ మద్యం వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర, విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలపై మంత్రి గొట్టిపాటి రవికుమార్, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మార్పిడికి రూ.150 కోట్లు వెచ్చిస్తున్నటుట మంత్రి నిమ్మల రామానాయుడు, రూ.194 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పునరుద్ధరిస్తున్నట్టు మంత్రి సత్యకుమార్ యాదవ్, త్వరలో బీసీ హాస్టళ్లలో 1433 పోస్టుల భర్తీ చేయనున్నట్టు మంత్రి సవిత, మైనారిటీలకు జగన్ చేసిన అన్యాయంపై మంత్రి ఫరూక్, కల్తీ నెయ్యినుంచి ప్రజల దష్టి మరల్చుడానికి హెరిటేజ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ మంత్రి అచ్చెన్నాయుడు సమాధానాలిచ్చారు.



## చదువును చంపేశారు!

- జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు బాలలు దూరం
- వన్ క్లాస్ -వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచాం
- శాసనసభలో విద్య, ఐటీ మంత్రి లోకేష్ సమాధానం

5

### కల్తీ మద్యం పాపం జగన్‌రెడ్డిదే

అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర





### విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు: గొట్టిపాటి

### త్వరలో 1433 పోస్టుల భర్తీ

బీసీ హాస్టళ్లపై అసెంబ్లీలో మంత్రి సవిత





### ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మార్పిడికి రూ.150 కోట్లు

అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు


### రూ.194 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: మంత్రి సత్యకుమార్



లోపలి పేజీలలో..



# మీరే ఈ దేశపు హీరోలు





- ప్రాణదాతలు కనుకే.. వైద్యులకు అంతటి గౌరవం
- నమ్మకమే విధి నిర్వహణగా.. సేవలందించండి
- గిరిజన, పల్లెల్లోని సవాళ్లపై అవగాహన పెంచుకోండి
- లాభాపేక్షతో కాదు, మానవత్వంతో సేవచేయండి
- మీ స్పర్శే.. రోగికి కొండంత భరోసా..
- విధి నిర్వహణలో నైతికత విస్మరించొద్దు
- మంగళగిరి ఎయిమ్స్ స్నాతకంలో మంత్రి లోకేష్ పిలుపు

మంగళగిరి (చైతన్య రథం): ప్రతి నాగరికతలో వైద్యులు అత్యున్నత నైతికస్థానంలో ఉంటారు. ఈ గౌరవం సంపద లేదా హోదావల్ల కాదు. వారు జీవితానికి, మరణానికి మధ్య నిలబడి ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే సమాజంలో గౌరవం లభిస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించిన స్నాతకోత్సవానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "ప్రతి ఆసుపత్రి ఆవరణలో ఆందోళన, భయం, బాధ ఉంటాయి. అత్యవసర వార్డులోకి ప్రవేశించే రోగి మీ కళ్లలోకి ఆర్తిగా చూస్తాడు. అప్పుడు మిమ్మల్ని మీరు ఒక ప్రశ్న వేసుకోవాలి. వారు మీనుంచి నమ్మకం లేదా ప్రేమను కోరుకుంటున్న విషయాన్ని గమనించాలి. మీరు కేవలం మందులను మాత్రమే సూచించడం లేదు. మీరు వారిలో ఆశను చిగురిస్తున్నారు. కోవిడ్-19 సమయంలో ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైనప్పుడు, ప్రాణాలను కాపాడటానికి వైద్యులు ప్రమాదంలో సైతం సేవాభావంతో నడిచారు. వారు కుటుంబాలకు దూరంగా ఐసోలేషన్ వార్డులలో అవిశ్రాంతంగా పనిచేశారు. అందుకే సమాజం వైద్యులను దేవుడి తర్వాత అంతటివారిగా భావిస్తుంది" అని మంత్రి లోకేష్ వైద్యులను ప్రశంసించారు.

## దినదిన ప్రవర్ధమానమై ఎదిగిన ఎయిమ్స్

ఈరోజు జరుగుతున్నది కేవలం స్నాతకోత్సవం మాత్రమే కాదు. ఇది ఒక పరిరక్షణ. మీరు ఈ సంస్థలోకి విద్యార్థులుగా ప్రవేశించారు. ఈరోజు జీవన సంరక్షకులుగా ఇక్కడినుంచి వెళ్తున్నారు. ప్రాంతీయ అసమానతలను సరిదిద్దే జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలుగా, అత్యున్నత ప్రమాణాలు కలిగిన కేంద్రాలుగా ఎయిమ్స్ భావించబడుతోంది. ఎయిమ్స్ మంగళగిరి 2015లో అతి సామాన్యంగా ప్రారంభమైంది. నేడు ఇది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పీజీ, సూపర్ స్పెషాలిటీ నర్సింగ్, అనుబంధ ఆరోగ్య శాస్త్రాలలో 1,300 మందికిపైగా విద్యార్థులతో సమగ్ర సంస్థగా ఎదిగింది. మంగళగిరి ఎయిమ్స్ ప్రారంభ సంవత్సరాల్లో కొన్ని పడకల నుంచి నేడు దాదాపు 650 పడకల వరకు, పరిమిత సేవల నుంచి ఓపెన్-హార్ట్ సర్జరీలు, కిడ్నీ మార్పిడి, రోబోటిక్ మోకాళ్ల మార్పిడి, అధునాతన ఆంకాలజీ, క్యాథ్ ల్యాబ్‌ల వరకూ తమ సేవలను విస్తరించింది. ఈ వృద్ధి కేవలం మౌలిక సదుపాయాలపరంగా మాత్రమే కాదు. ఇది విస్తరిస్తున్న ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీక. ఇక్కడినుంచి ఇప్పటివరకు 45 లక్షలకుపైగా ల్యాబ్, డయాగ్నస్టిక్ సేవలు అందించబడ్డాయి. ప్రతి సంఖ్య వెనుక ఒక మానవీయ కథ ఉంది. ఈ సంస్థ బోధన, పరిశోధన, రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. అయితే, నేడు మీరు నమ్మకం అనే నాలుగో స్తంభాన్ని కూడా చేర్చాలని నేను కోరుకుంటున్నాను" అని ఎయిమ్స్ బృందానికి మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## మీరు ఈ దేశపు హీరోలు

మీరు ఈ దేశం యొక్క నిజమైన హీరోలన్న విషయాన్ని గుర్తుంచుకోండి. సాంకేతికత నానాటికీ మార్పు చెదుతోంది. మీ నైపుణ్యానికి ఏఐ (కృత్రిమ మేధస్సు) సహాయం చేస్తుంది. కానీ వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తి సాటిలేనిది. కొన్నిసార్లు రోగాన్ని నయం చేసేది కేవలం మందుల ప్రిస్క్రిప్షన్ మాత్రమే కాదు, భరోసా. డబ్బు చెల్లించలేని రోగిని మీరెలా చూస్తారు? నిరక్షరాస్యులకు మీరు ఎలా వివరిస్తారు అనే దానిపై మీరిచ్చే భరోసా ఆధారపడి ఉంటుంది. మీరు ఈరోజు అందుకునే పట్టా కేవలం వైద్యవిద్య పూర్తి చేసిన సర్టిఫికేట్ కాదు. ఇది నిరంతరం నేర్చుకోవడానికి ఒక లైసెన్స్. డాక్టర్ నేర్చుకోవడం ఆపివేసిన క్షణమే, రోగులు ఇబ్బంది పడతారు. జీవితంలో రెండు ముఖ్యమైన అలవాట్లను అలవర్చుకోండి. క్రమం తప్పకుండా చదవడం, లోతుగా ఆలోచించడం. వినయం అనేది వైద్యుడి గొప్ప లక్షణం. గిరిజన ప్రాంతాలను సందర్శించండి. అక్కడి అనారోగ్య సమస్యలపై దృష్టిసారించండి. మానసిక ఆరోగ్య సవాళ్లను అర్థం చేసుకోండి. వైద్యం అనేది నిరంతర అభ్యాస వృత్తి. ఆరోగ్య సంరక్షణ విధానాన్ని ఏఐ సమూలంగా మార్చేసింది. కానీ, అది రోగి చేతిని పట్టుకోలేదు. సాంకేతికత మానవ మేధస్సుకు సహాయం చేయాలి కానీ శాసించకూడదు" అని వైద్యులకు సూచించారు.



## విధినిర్వహణలో నైతికత మరువద్దు!

సామాజిక మాధ్యమాల పరిశీలనవంటి సవాళ్లు ఉన్నప్పటికీ, మీ నైతిక నిబద్ధతను రక్షించుకోండి. లాభపేక్షతో ఎప్పుడూ మందులను సూచించకండి. సౌకర్యం కోసం ఎప్పుడూ రాజీ పడకండి. మీ వృత్తి మీ హృదయంలోని మానవత్వాన్ని ప్రతిబింబించేలా ఉండనివ్వండి. ప్రతి డాక్టర్ వెనుక త్యాగం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన మెంటార్ ఉంటారు. ఓటమి అనేది విజయానికి బాట అని గుర్తుంచుకోండి. కష్టాలను అధిగమించే శక్తి మనకుంది. ఎవరూ వెళ్లని మార్గంలో నడిస్తే... మీరు కచ్చితంగా విజయం సాధిస్తారు. మీరు తెల్ల కోటు ధరించినప్పుడు దానిని గౌరవం, క్రమశిక్షణ, అంకితభావంతో స్వీకరించండి. రోగులపై ప్రేమతో సేవలందిస్తూ ముందుకు సాగండి. చిత్తశుద్ధి, వినయంతో స్వస్థత చేకూర్చాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కేంద్ర, ఆరోగ్య, రసాయన, ఎరువుల మంత్రి అనుప్రియ పటేల్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షులు మేజర్ జనరల్ డాక్టర్ తపన్ కుమార్ సాహా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అంతం శాంత సింగ్, విశిష్ట అధ్యాపక సభ్యులు, పట్టభద్రులైన వైద్యులు, నర్సులు, ఆరోగ్య సంరక్షణులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# గేట్స్ థాంక్స్!

అమరావతి (చైతన్య రథం): అమరావతి పర్యటనపై బిల్‌గేట్స్ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతానికి ట్వీట్‌లో ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల ద్వారా ఏపీ అభివృద్ధి దిశగా



దూసుకుపోతోందని ప్రశంసించారు. అమరావతి పర్యటన తనకెంతో ఉత్సాహాన్నిచ్చిందని బిల్ గేట్స్ సంతోషం వ్యక్తం చేశారు. గేట్స్ ట్వీట్‌కు స్పందించిన సీఎం చంద్రబాబు –ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. "టెక్నాలజీ మానవాళికి సేవ చేయాలి. మా రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ అంతటా జీవితాలను మారుస్తోంది, పాలనలో వేగాన్ని, రియల్ టైంలో వ్యాపార సౌలభ్యాన్ని అందిస్తోంది. ఏపీ పర్యటనపై సంతోషం వ్యక్తం చేసిన చిరకాల మిత్రునికి ధన్యవాదాలు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అలాంటి ఎమ్మెల్యేలను
# రీకాల్ చేయాలి

- విధులకు రానివాళ్లకు జీతభత్యాలెందుకు?
- డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తుంది
- మీడియాతో చిట్‌చాట్‌లో సభాపతి అయ్యన్న వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో



ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. "అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి. కొందరు అసలు సభకే రాకుండా జీతభత్యాలు తీసుకోవటం తగదు. అలాంటివారికి జీతం కట్ చేయాలి. ఉద్యోగులు కార్యాలయానికి రాకపోతే వారికి జీతాలు కట్ చేసి చర్యలు తీసుకునేందుకు ఉన్న నిబంధన.. ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించకూడదు? ఈ అంశాలపై జాతీయస్థాయిలో చర్చ చేపట్టాలి. ఈ నిబంధన దాదాపు 8 దేశాల్లో అమల్లో ఉంది. అసెంబ్లీలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తోంది. ఎవరు ఎంత సేపు సభలో ఉన్నారనేది కూడా రికార్డు అవుతోంది" అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

# కుప్పంలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్‌కు ఓకే

### సీఎం చంద్రబాబుకు రైల్వే మంత్రి వైష్టవ్ లేఖ


అమరావతి (చైతన్య రథం): చిత్తూరు జిల్లా కుప్పం రైల్వే స్టేషన్లలో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్‌కు ఆమోదం తెలుపుతూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సీఎం చంద్రబాబు నాయుడికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధాన లేఖ రాశారు. వాస్కోడగామా– వేలంకణి మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును కుప్పం రైల్వే స్టేషన్‌లో హాల్ట్‌కు ఆమోదం తెలిపినట్టు ఆ లేఖలో



పేర్కొన్నారు. అలాగే, దాదర్ సెంట్రల్ – పాండిచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు కూడా ఇకనుంచి కుప్పం రైల్వేస్టేషన్‌లో హాల్ట్ ఇచ్చేందుకు ఆమోదించినట్టు రైల్వే మంత్రి లేఖలో స్పష్టం చేశారు. ఈనెల 10న ఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన సీఎం చంద్రబాబు –కుప్పం రైల్వే స్టేషన్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంమీదుగా నడిచే దూరప్రాంత ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపేజ్‌కు స్థానికులనుంచి పెద్దఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయని రైల్వే మంత్రి దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. దీంతో, ఈ రెండు రైళ్ల హాల్ట్‌కు ఆమోదం లభించినట్టు సీఎం చంద్రబాబుకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధాన లేఖ రాశారు. కుప్పంలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్‌కు రైల్వే శాఖ అంగీకారం తెలుపడంపట్ల మంత్రి అశ్వినీ వైష్టవ్‌కు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రపతికి ఘన స్వాగతం





విశాఖపట్నం(చైతన్య రథం): విశాఖ జిల్లాలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్‌ఆర్) కార్యక్రమాలలో పాల్గొనేందుకు మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ నుండి భారతీయ వాయుసేన ప్రత్యేక విమానంలో విశాఖ నేవల్ ఎయిర్ స్టేషన్ ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు ఘన స్వాగతం లభించింది.

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కళ్యాణ్, జిల్లా ఇన్చార్జి మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ యం. శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, తూర్పు నావికాదళ అధికారు లు భారత రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు.

### నేటినుంచి ఫ్లీట్ రివ్యూ

విశాఖలో నేటినుంచి ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ ఆరంభమవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్లీట్ రివ్యూకు హాజరవుతున్నారు. మంగళవారం రాత్రికే విశాఖ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు.. పోర్ట్ గెస్ట్ హౌస్‌లో బసచేయనున్నారు. నేడు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో భారత రాష్ట్రపతితోపాటు సీఎం చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రతిష్టాత్మక కార్యక్రమం నేపథ్యంలో విశాఖలో పోలీసుల ఆంక్షలు విధించారు. ఐఎన్‌ఎస్ డేగానుంచి పార్క్ హోటల్ వరకూ ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. అలాగే, డ్రోన్ల ఎగరవేతపై ఆంక్షలు విధించిన విశాఖ పోలీసులు, ఆంక్షలు అతిక్రమిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





*ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ -2026 కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు వచ్చిన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము గౌరవార్థం నేవీ అధికారులు విందు ఏర్పాటు చేశారు. విందులో రాష్ట్ర ప్రభుత్వం తరుపున గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దంపతులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డివిబి స్వామి పాల్గొన్నారు.*

# మదనపల్లెలో బాలిక హత్యపై స్పందించిన హోంమంత్రి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన అనిత

అమరావతి (చైతన్య రథం): అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలిక హత్య ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. చిన్నారి తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. నిందితులకు ప్రభుత్వం కఠిన శిక్ష పడేలా చేస్తుందని హామీ ఇచ్చారు. కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఘటనపై ఎస్పీతోనూ మాట్లాడారు. కేసును సీరియస్‌గా తీసుకొని చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. ఈ ఘటనపై మరో మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలిక హత్య సాధారణ నేరం కాదన్నారు. చిన్నారిపై జరిగిన దాడి.. సమాజ గౌరవంపై జరిగిన దాడిగా



పేర్కొన్నారు. దోషులు ఎంతటివారైనా కఠిన శిక్ష తప్పదన్నారు. మహిళలు, బాలికల భద్రతపై ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు. చిన్నారి హత్య కేసులో సమాజానికి గట్టి సందేశం ఇచ్చేలా చర్యలు ఉంటాయన్నారు. సోమవారం అదృశ్యమైన ఏడేళ్ల బాలిక మృతదేహాన్ని ఎదురుగా ఉన్న కులవర్ధన్ అనే వ్యక్తి ఇంట్లోనే గుర్తించారు. అత్యాచారం చేసి హత్య చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కులవర్ధన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

### మృతదేహానికి పోస్టుమార్టం

మదనపల్లి బాలికకు పోస్టుమార్టం పూర్తి చేశారు. అతికష్టం మీద డెడ్‌బాడీని ఆస్పత్రికి తరలించిన పోలీసులు, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. హత్యా ఘటనతో మదనపల్లెలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకోడంతో.. ప్రజలు సంయమనంతో ఉండాలని డీఐజీ ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. పోస్టుమార్టం నివేదిక అందగానే వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

చైతన్యరథం



# ఆత్మీయ వారధి..

# ఆతిథ్య సారథి లోకేష్



## కూటమి ప్రజాప్రతినిధులతో కొనసాగుతున్న విందు సమావేశాలు



ఉండవల్లి (చైతన్య రథం): కూటమి పార్టీలమధ్య వారధిగా, ఆత్మీయ ఆతిథ్య సారథిగా నిలుస్తూ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పార్లమెంటు సెగ్మెంట్లవారీగా నిర్వహిస్తోన్న ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశాలు కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి ఉండవల్లి నివాసానికి కుటుంబసభ్యులతో కలిసి హాజరైన కడప, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులకు లోకేష్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులతో మాటలు, ముచ్చట్లతో ఒకింత సమయాన్ని సరదాగా గడిపారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జవాబుదారీతనానికి నిదర్శనంగా, ప్రజాప్రతినిధులు ఎవరూ అడగకుండానే వారు ఇచ్చిన వినతులు పరిష్కారం అయినవి, పరిష్కార దశలో ఉన్నవి, పెండింగువి తెలియజేస్తూ నివేదికలు అందజేశారు. ఆహ్లాదకర వాతావరణంలో విందు జరిగింది. ఇంట్లో శుభకార్యం నిర్వహించినప్పుడు పాటించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ.. ఆడపడుచులకు మంగళగిరి పట్టుచీరలు పెట్టారు. ఆత్మీయ కలయికకు కడప, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధి ఎమ్మెల్యేలు రెడ్డెప్పగారి మాధవిరెడ్డి (కడప), ఆదినారాయణరెడ్డి (జమ్మలమడుగు–బీజేపీ), పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి (కమలాపురం), ఎన్ వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు), ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (రాయచోటి), నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి (పీలేరు) షాజహాన్ బాషా (మదనపల్లె) కుటుంబసభ్యులతో హాజరయ్యారు.




















# చదువును చంపేశారు!

- జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు బాలలు దూరం
- గత ప్రభుత్వ వైఫల్యాలకు అదే నిలువుటద్దం
- వన్ క్లాస్ -వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచాం
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- శాసనసభలో విద్య, ఐటీ మంత్రి లోకేష్ సమాధానం

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక జీవో 117 రద్దుచేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... "గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ -వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది.. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్‌లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1, 2లో స్టార్‌లలో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్‌కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరముందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ అకౌంట్‌లో



రూ.200 కోట్ల నిధులున్నాయి. బడ్జెట్‌లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశముంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం ఫైవ్‌స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014-19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ... గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించింది. నాడు-నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడింది. వాటి కారణంగా నేటికీ అనేకచోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యాన నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టారు. మనబడి -మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోంది. అసంపూర్తిగా నిలిచిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో అనేక పాఠశాలలు దెబ్బతిన్నాయి. నాటి చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ, టీడీపీ సానుభూతిపరులు పనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదు. గత ఐదేళ్లలో నాడు-నేడు అక్రమాలపై చర్యలు తీసుకోండి. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు పూర్తిచేయాల్సిందిగా గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్



అమరావతి (చైతన్యరథం): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "బీఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ ఆరోగ్యం మరియు దీర్ఘాయుష్షు కోసం నేను ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## అదీ మన సత్తా

**జెఈఈ మెయిన్స్ విజేతలకు లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్య రథం): జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జాతీయస్థాయిలో సత్తాచాటడం గర్వకారణమని



విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. దేశవ్యాప్తంగా కేవలం 12మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా, అందులో రాష్ట్రానికి చెందిన నరేంద్రబాబు మహిత్, పసల మోహిత్ అత్యున్నత ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. కఠోర శ్రమ, క్రమశిక్షణతో జాతీయస్థాయిలో రాష్ట్ర కీర్తిని దశదిశలా చాటిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## ఎందుకంత ఏడుపు?

- జగన్‌పై మంత్రి పార్థసారథి ఫైర్
- గేట్స్ పర్యటనపై తప్పుడు విమర్శలకు కౌంటర్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధికి జగన్ వ్యతిరేకి అనే విషయం మరోసారి నిరూపితమైందని ఏపీ మంత్రి పార్థసారథి విమర్శించారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ అమరావతి పర్యటనపై ఆయన విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో మంత్రి మాట్లాడుతూ.. "వైకాపా ఐదేళ్ల పాలన విధ్వంసానికి.. కూటమి పాలన నిర్మాణానికి నిదర్శనం. కూల్చివేతల ఆలోచన ఉన్న జగన్.. అమరావతి నిర్మాణం జరుగుతుంటే ఓర్చుకోలేకపోతున్నారు. కూటమి



ప్రభుత్వం, సీఎం చంద్రబాబు విజన్‌ను బిల్‌గేట్స్ పొగడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్రం బాగుపడటం ఆయనకు ఇష్టం లేదు. అందుకే బిల్‌గేట్స్ పర్యటనపై బురద చల్లిస్తున్నారు. ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా అభివృద్ధిలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు" అని పార్థసారథి వ్యాఖ్యానించారు.

## విజయవాడలో ఘనంగా వెటరన్స్ డే

**ముఖ్యఅతిథిగా హాజరైన హోం మంత్రి అనిత**




విజయవాడ (చైతన్య రథం): విజయవాడలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వెటరన్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై సైనిక వీరులనుంచి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ సైనిక వీరులనుంచి గౌరవ వందనం స్వీకరించడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. యూనిఫామ్‌లో ఉన్నా లేకపోయినా మాజీ సైనికులు సరిహద్దుల్లోనే కాకుండా సమాజంలోనూ, విపత్తుల సమయంలో అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. దేశ నిర్మాణంలో వారి సహకారం అమూల్యమని పేర్కొన్నారు. దేశాన్ని కుటుంబం, కులం, మతం కంటే ఎక్కువగా ప్రేమించడం అంటే ఏమిటో మాజీ సైనికులు తమ సేవల ద్వారా దేశానికి చూపించారని అన్నారు. సైనికులతో సమానంగా త్యాగం చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాజీ సైనికుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. ప్రత్యేకంగా సైనిక్ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మాజీ సైనికుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. యువత కూడా మాజీ సైనికుల సేవలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, దేశభక్తి లక్షణాలను పెంపొందించుకోవాలని హోం మంత్రి పిలుపునిచ్చారు.

## వైద్య సేవకు ఏఐ ప్రత్యామ్నాయం కాదు

**కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్**

అమరావతి (చైతన్య రథం): ఆధునిక, సంప్రదాయ వైద్య విధానాలను మిళితంచేసి రోగులకు సేవలందించేలా దేశవ్యాప్తంగా చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు.



మంగళగిరిలోని ఎయిమ్స్ 2వ స్నాతకోత్సవానికి ఏపీ మంత్రి లోకేశ్‌తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనుప్రియ మాట్లాడుతూ.. వైద్యరంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. "కేంద్ర ప్రభుత్వం వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ప్రజారోగ్యంపై 9శాతం బడ్జెట్ పెంచింది. వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లకుండా ఇక్కడే పెద్దసంఖ్యలో కళాశాలలు ఏర్పాటు చేస్తున్నాం. వైద్యరంగంలో కృత్రిమ మేధ వినియోగం విప్లవం సృష్టిస్తుంది. అయితే, వైద్య సేవలకు ఏఐ ప్రత్యామ్నాయం కాదు. సాంకేతికత ఎంత వచ్చినా ప్రజల నాడి పట్టుకుని చూడటం, వారిని ఆత్మీయంగా పలకరించడం ద్వారానే రోగులకు జబ్బు నయమవుతుంది. ప్రజల నమ్మకం కోల్పోకుండా పని చేయాలి" అని అనుప్రియ కోరారు. అనంతరం మంత్రి లోకేశ్, కేంద్రమంత్రి అనుప్రియ కలిసి వైద్య విద్యలో ప్రతిభ కనబర్చిన విజయలక్ష్మి, యోగ్యతా పూజారికి బంగారు పతకాలు, విద్యార్థులకు వైద్య విద్య పట్టాలు అందజేశారు.

## డిజిటల్ భారత్ నుంచి ఇంటెలిజెంట్ భారత్‌వైపు

**ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో కేంద్రమంత్రి పెమ్మసాని వ్యాఖ్య**

ఢిల్లీ (చైతన్య రథం) డిజిటల్ భారత్ నుంచి ఇంటెలీజెంట్ భారత్ వైపు దేశ ప్రయాణం సాగుతోందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న పెమ్మసాని.. ప్రపంచం ఊహించిన దానికంటే వేగంగా ముందుకెళ్తున్నామని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఏఐ అభివృద్ధికి టెలికాం నెట్‌వర్క్‌లు మౌలిక




వేదికలని, 120 కోట్లకుపైగా సబ్‌స్క్రైబర్లతో ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద డేటా వినియోగ మార్కెట్‌గా ఉందన్నారు. దేశంలో 42 లక్షల కిలోమీటర్లమేర ఫైబర్ నెట్‌వర్క్ ఉందని, విశాఖలో అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ రాబోతోందని అన్నారు. దేశంలో ప్రతిగ్రామాన్నీ ఏఐకి కనెక్ట్ చేసి ప్రతిపౌరుడు ఏఐ వినియోగించేలా చేయడమే లక్ష్యమన్నారు. ఏఐని అందరికీ అందుబాటులోకి తేవడంతోపాటు డేటా ధరల తగ్గింపుపైనా దృష్టి పెట్టామని అంటూ.. స్థానిక భాషల్లో ఏఐ వినియోగంపై దృష్టిపెట్టామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు.

# లడ్డూ కల్తీపై వైసీపీ దొంగ ఏడుపులు

- ప్రజల దృష్టి మళ్లించేందుకే అబద్ధాలు
- సిగ్గుపడాల్సింది పోయి ఎదురుదాడా?
- అప్పటి టీటీడీ చైర్మనే అంగీకరించారు
- నిజం దాగదు..బాధ్యులపై చర్యలు తప్పవు
- హెరిటేజ్‌పై ఆరోపణలు నిరూపించగలరా?
- మండలిలో మంత్రు అచ్చెన్న, కొలుసు

అమరావతి(చైతన్యరథం): శాసనమండలిలో లడ్డూ కల్తీ అం శం చర్చకు వచ్చింది. కల్తీ జరిగిందని అప్పటి టీటీడీ చైర్మన్ స్వయంగా ఒప్పుకున్న వాస్తవాన్ని దాచిపెట్టి సిగ్గుపడాల్సింది పోయి వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై ఎదురు దాడి చేయటం సిగ్గు చేటని వైసీపీ ఎమ్మెల్సీలపై విరుచుకుపడ్డారు. సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు చేయడం దారుణమని మండిపడ్డా రు. కల్తీ జరిగిందని ఒప్పుకున్న తర్వాత కూడా బాధ్యత నుంచి తప్పించుకోవడానికి కుట్ర రాజకీయాలు చేయడం వైసీపీ తీరుకు నిదర్శనమన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వయంగా లడ్డూ కల్తీ విషయాన్ని ఒప్పుకున్నారు అనే నిజాన్ని ప్రజలు మరచి పోలేదు. అయినా వైసీపీ నేతలు ప్రజల దృష్టి మళ్లించేందుకు కొత్త ఆరోపణలు తీసుకురావడం, నిజాలను వక్రీకరించడాన్ని ఖండిం చారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయాలనుకోవడం రాజకీయ దిగజారుడుతనమని విమర్శించారు. హెరిటేజ్ ఇష్యూపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం అయినా చూపించగలరా? అని మంత్రి సూటిగా ప్రశ్నించారు. కల్తీతో ఎలాంటి సంబంధం లేని హెరిటేజ్ సంస్థ పేరును లాగడం ద్వారా అసలు అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా, నైతికంగా సమాధానం చెప్పాల్సిందే అని హెచ్చరిం చారు. అదేవిధంగా, వైఎస్ జగన్‌రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయా నికి వెళ్లి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వడం లేదు? అని మంత్రి ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, ఎందుకంటే హిందువుల మనోభావాలను దెబ్బ తీసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు అని వ్యాఖ్యా నించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు వంటి పవిత్ర సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీయ డానికి వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒప్పుకున్న వాస్తవం నుంచి తప్పించు కునే ప్రయత్నాలు ఎంత చేసినా నిజం దాగదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.





**లడ్డూ కల్తీ పాపం మీదే: కొలుసు**

వైసీపీ చేసిన పాపాల నుంచి మళ్లించడానికి మండలిలో వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. హెరిటేజ్ ఫుడ్స్‌పై వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందన్నారు. వైసీపీ సభ్యులు నోరు తెరిస్తే అబద్దాలు తప్ప.. నిజాలు చెప్పడం అలవాటు లేదని ధ్వజమెత్తారు. తిరుపతి లడ్డూ ను కల్తీ చేసి..దానిని కప్పిపుచ్చుకునేందుకు ప్రజల దృష్టి మర ల్చేందుకు ఆ పాపాన్ని హెరిటేజ్‌పై తోయడం దుర్మార్గమన్నారు. భక్తుల దృష్టిని వైసీపీ పాపాల నుంచి మళ్లించడానికి మండలిలో వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని వ్యాఖ్యానించారు. హెరిటేజ్ కి, తిరుమల లడ్డూ కల్తీకి సంబంధం ఏమిటో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. హెరిటేజ్ ఫుడ్ వల్ల ఎవరికైనా నష్టం జరిగితే నిరూపించాలంటూ వైసీపీ సభ్యులకు సవాల్ విసిరారు.

## బిల్‌గేట్స్‌పై దుష్ప్రచారం సిగ్గుచేటు

**నీలి మీడియా దిగజారి ప్రవర్తిస్తుంది: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



అమరావతి(చైతన్యరథం): బిల్‌గేట్స్‌పై ఆరోపణలతో సాక్షి మీడియా దిగజారి ప్రవర్తిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసా ద్‌రెడ్డి మండిపడ్డారు. ప్రపంచానికి సేవ చేసిన వ్యక్తిని అపవాదు లతో కించపరచడం సాక్షి మీడియా ఓర్వలేని తనానికి నిదర్శనం. బిల్ గేట్స్ రాష్ట్రానికి రావడం ఏపీకి గర్వకారణం. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సేవలు ప్రపంచానికి తెలుసు. ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో ఆయన పాత్ర కీల కం, ఇప్పుడు ఏపీ అభివృద్ధికి సహకరించేందుకు వచ్చిన అతిథిని దూషించడం సరికాదు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ ఆకర్షణగా మారుతోంది. బిల్ గేట్స్ పర్యటనతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు పెరిగింది. రాజకీయ ద్వేషంతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడం బాధా కరం. రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసిన వారు ఇలాంటి దుష్ప్ర చారాలను ఎన్నటికీ నమ్మరని హితవుపలికారు.

## వేంకటేశ్వర ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**శాస్త్రోక్తంగా ధ్వజారోహణం ప్రారంభం - పాల్గొన్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుపతి(చైతన్యరథం): హైదరాబాద్ జూబ్లీహిల్స్ వేంకటే శ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళ వారం ఉదయం 10.30 గంటలకు శాస్త్రోక్తంగా ధ్వజారోహ ణం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఈ కార్యక్ర మం నిర్వహించారు. ఇందులో భాగంగా శాస్త్రోక్తంగా గరుత్మం తుడిని కొత్త వస్త్రంపై లిఖించి ప్రత్యేక పూజలు చేపట్టి ధ్వజ స్తంభంపై ప్రతిష్ఠించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్షణం. కంకణబట్టార్ గా పి.కృష్ణసాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలని కోరారు. చలువ పందిళ్లు, క్యూ లైన్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, పటిష్ఠ సెక్యూరిటీ ఏర్పాటు చేసారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచా ర పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. స్వామి వారి వాహన సేవలను వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, జూబ్లీహిల్స్ ఎస్వీ ఆలయ ఎల్ఏసీ ప్రెసిడెంట్ ఏ.వి.రెడ్డి, ఏఈవో రమేశ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్స్ నిరంజన్, హరికృష్ణ, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# కష్టాలు ఉన్నా.. కర్తవ్యం వీడలేదు!

## 2026-27 వార్షిక బడ్జెట్‌పై విశ్లేషణ

*రాష్ట్రాభివృద్ధికి ఆధారమైన వార్షిక బడ్జెట్ రూపకల్పన వెనుక కసరత్తు, దూరదృష్టి ఉంది. రాష్ట్రాభివృద్ధికి దిక్సూచిగా బడ్జెట్ నిలవనుంది. కష్టాలున్నా కర్తవ్యాన్ని మరువని బడ్జెట్ ఇది. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్.. ప్రజల కలలకు ప్రతిరూపం. ఇది అంకెల గారడీ కాదు, ఆచరణాత్మక అభ్యుదయ బడ్జెట్ అని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే కీలక ఘట్టం ఆవిష్కృతమైంది 2026-27 వార్షిక బడ్జెట్‌లో. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం, అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల కలబోతగా మూడో పద్దు ప్రవేశపెట్టారు మంత్రి పయ్యావుల. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంగా సాగుతున్న ప్రయాణంలో బడ్జెట్ ఒక కీలక మైలురాయి. అప్పులు, వడ్డీ చెల్లింపుల భారం భయపెడుతున్నా, సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తూ బడ్జెట్ రూపొందించారు. ఆర్థిక సవాళ్లు ఆకాశమంతవున్నా, పాలకుల సంకల్పం బలంగావుంటే అసాధ్యం కాదని వివిధ రంగాలకు కేటాయింపులు నిరూపిస్తున్నాయి. సంక్షేమం రూపంలో సామాన్యుడిని ఆదుకుంటూనే, అభివృద్ధి రూపంలో రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఇస్తుంది బడ్జెట్. స్వర్ణాంధ్ర స్వప్నాన్ని సాకారంచేసే దిశగా వేసిన బలమైన అడుగుగా బడ్జెట్‌ను చూడక తప్పదు. విద్య, వైద్యం, పట్టణ పరిపాలన, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, జల వనరులు, రహదారులువంటి శాఖలకు భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి, సంక్షేమంపట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతను చాటుకుంది.*

*రాష్ట్ర ప్రగతి రథానికి ఆర్థిక వనరులే ఇంధనం. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక స్థిరత్వం అనే మూడు ప్రధాన స్తంభాలపై రాష్ట్ర బడ్జెట్ రూపొందించారు ఆర్థిక మంత్రి. బడ్జెట్ కేవలం ఆదాయ వ్యయాల పద్దు మాత్రమే కాదు, కోట్లాది ప్రజల ఆశలు, ఆకాంక్షల ప్రతిబింబం. రాజ్యాంగంలోని 202వ నిబంధన ప్రకారం అసెంబ్లీలో ప్రవేశపెట్టే వార్షిక ఆర్థిక నివేదికే బడ్జెట్. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా సంక్షేమ రంగానికి సింహభాగం కేటాయించారు. నిజమైన అభివృద్ధి అంటే భవనాలు మాత్రమే కాదు, మనుషుల అభివృద్ధి అని బడ్జెట్ నొక్కి చెబుతోంది. అభివృద్ధి మూలధన వ్యయంపై దృష్టి, సంపద సృష్టి కోసం ఆర్థిక మంత్రి గట్టి ప్రయత్నం చేసారు. అమరావతి నిర్మాణం, రాజధాని పనుల వేగవంతం కోసం ప్రత్యేక నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కేంద్ర సాయంతో కూడిన కేటాయింపులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక కారిడార్లు, పోర్టుల అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పనపై దృష్టిపెట్టారు.*

*2025-26లో రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి 10వేల కోట్లు పెంచి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ పెట్టారు. ప్రాధాన్యతా రంగాలకు భారీ కేటాయింపులు జరిపి సీఎం చంద్రబాబు లక్ష్యాలకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేశారు. ప్రజలే ముందు అనే నినాదాన్ని బడ్జెట్ కేటాయింపుల్లో నిజంచేసి చూపించారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన ఏపీ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ఆర్థిక వ్యవస్థను పునాదులనుంచి పునర్నిర్మించాల్సి వున్నా ప్రజలపై పన్నుల భారం మోపకుండానే వీలైనంతగా ప్రభుత్వ ఆదాయం పెంపుకు కృషి చేస్తామని బడ్జెట్‌లో వాస్తవికతను ప్రజల కళ్లకు కట్టారు. సంక్షేమంతో ఏపీలో శ్రేయోరాజ్యం స్ఫూర్తిని చాటడం ద్వారా రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు రుజువుచేశారు. రెండు అంకెల వృద్ధి రేటు కేవలం గణాంకం కాదు. రాష్ట్ర ఆర్థిక శక్తికి, సమర్థ పాలనకు, పెట్టుబడుల సాధన, ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు నమ్మకమైన సంకేతం. వ్యవస్థలను గాడిలోపెట్టి 20 నెలల్లో ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించి, జీఎస్‌డీపీ మొత్తంగా 11.75శాతం వృద్ధిని సాధించడంతో ప్రభుత్వ రెండంకెల వృద్ధి రేటు లక్ష్యం నెరవేరింది.*

*రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకం. బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు పెరగడం, రైతుల ఆదాయ పెంపుదలకు సానుకూల సంకేతం. బడ్జెట్‌లో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, ఐటీ రంగానికి ప్రాధాన్యత, స్టార్టప్‌లకు మద్దతు, ఆర్థిక క్రమశిక్షణ నిజమైన మార్పు, మూలధన వ్యయం పెంపు, పరిపాలనా ఖర్చుల నియంత్రణ, అప్పుల నిర్వహణ ప్రత్యేకతలు. ఇది కొనసాగితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరపడే అవకాశముంది. సొంత ఆదాయాన్ని పెంచుకుంటూనే, సంక్షేమ పథకాలను నిర్విరామం చేయడం కత్తిమీద సామే. అందుకు -కేంద్ర సాయం, విభజన హామీలు, ప్రత్యేక ప్యాకేజీల రూపంలో కేంద్రంనుంచి ఆశించిన స్థాయిలో నిధులు రాబట్టాల్సి వుంది. ఏదేమైనా కేటాయింపులు కాగితాలకే పరిమితం కాకుండా, అవి క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకున్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. పారదర్శకమైన ఆర్థిక విధానాలు, క్రమశిక్షణతో కూడిన వ్యయం ఉన్నప్పుడే బడ్జెట్ ఆశించిన లక్ష్యాలను చేరుకుని రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుంది.*

**- నీరుకొండ ప్రసాద్**

# చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు

- బిల్‌గేట్స్ ప్రశంసలు రాష్ట్రానికి గర్వకారణం
- ఆర్టీజీఎస్ నుంచి స్వర్ణాంధ్ర-2047 వరకు చంద్రబాబు దూరదృష్టికి అంతర్జాతీయ మద్దతు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




అమరావతి/విజయవాడ (చైతన్యరథం): 'విజన్ ఉన్న నాయకుడి విలువ ప్రపంచానికి తెలిసింది. అందులో భాగంగానే ప్రపంచంలోనే అపర కుబేరుడిగా పేరొందిన మైక్రోసాఫ్ట్ ఫౌండర్, గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనా విధానాన్ని, టెక్నాలజీ దూరదృష్టిని ప్రశంసించడం రాష్ట్రానికి గర్వకారణం' అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిలోని సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని బిల్‌గేట్స్ సందర్శించి అక్కడ అమలవుతున్న రియల్ టైమ్ గవర్నెన్స్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించడం.... ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించిన పాలనా నమూనాపై ఆసక్తి చూపించడం ఆయన విజన్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందనే విషయాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు.

'చంద్రబాబునాయుడు గ్లోబల్ స్థాయి దూరదృష్టి కలిగిన నాయకుడని బిల్‌గేట్స్ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పాలన, టెక్నాలజీ వ్యవస్థలను పరిశీలించిన తన అనుభవంలో, డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజల జీవితాలతో ఇంత సమర్థంగా మేళవించిన నాయకుడు చాలా అరుదని వ్యాఖ్యానించారు.

డిజిటల్ గవర్నెన్స్ గురించి ప్రపంచ వేదికలపై తాను సిద్ధాంతపరంగా వివరిస్తుంటే, ఆ సిద్ధాంతాలను నేలమీద కార్యరూపం దాల్చేలా అమలు చేసిన నాయకుడు చంద్రబాబేనని గేట్స్ స్పష్టం చేయడం విశేషమన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా పాలనను వేగవంతం చేయడం, ప్రజల అవసరాలను రియల్ టైమ్‌లో గుర్తించి స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయడం ఆయన ముందుచూపుకు నిదర్శనమని గేట్స్ ప్రశంసించారు' అన్నారు.

**డిజిటల్ విప్లవంలో చంద్రబాబు కీలక పాత్ర**

భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని బిల్ గేట్స్ స్పష్టంగా పేర్కొనడం రాష్ట్రానికి గర్వకారణమని శ్రీనివాసరావు అన్నారు. టెక్నాలజీని కేవలం పరిపాలన కోసం కాకుండా, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, విపత్తుల నిర్వహణ వంటి ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేసే రంగాల్లో ఉపయోగించడం చంద్రబాబు ప్రత్యేకత అని గేట్స్ వ్యాఖ్యానించారని తెలిపారు.

**చంద్రబాబు భవిష్యత్‌ని ముందే చూసే నాయకుడు**

తాను తొలిసారి చంద్రబాబునాయుడు కలిసినప్పుడే ఆయన ఆలోచనల్లో అసాధారణమైన ముందుచూపు కనిపించిందని బిల్‌గేట్స్ గుర్తు చేసుకోవడం ఎంతో ప్రాముఖ్యత కలిగిన విషయమన్నారు.

ఆ సమయంలో ప్రపంచంలోనే అత్యాధునిక నగరాలుగా ఎదిగిన కొన్ని దేశాల నేతలతో పోల్చదగ్గ విజన్ చంద్రబాబులో ఉందని, నాటి సింగపూర్ ప్రధాని స్థాయిలో ఆలోచించిన భారతీయ నాయకుడు చంద్రబాబేనని గేట్స్ వ్యాఖ్యానించడం ఆయన విజనరీ నాయకత్వానికి ప్రపంచ స్థాయి గుర్తింపుగా పల్లా అభివర్ణించారు.

**'స్వర్ణాంధ్ర-2047'కు గేట్స్ ఫౌండేషన్ మద్దతు**

స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలను సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నామని బిల్‌గేట్స్ స్పష్టంగా చెప్పడం, చంద్రబాబునాయుడు దీర్ఘకాలిక అభివృద్ధి దృష్టికి లభించిన అంతర్జాతీయ మద్దతుగా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని బిల్‌గేట్స్ "అద్భుతమైన మోడల్"గా ప్రశంసించడం, చంద్రబాబు ప్రజా కేంద్రిత పాలనకు నిదర్శనమన్నారు.

**'గుడ్ ఓల్డ్ ఫ్రెండ్'గా చంద్రబాబు**

చంద్రబాబునాయుడుని తన "గుడ్ ఓల్డ్ ఫ్రెండ్"గా గేట్స్ సరదాగా వ్యాఖ్యానించడం దాదాపు మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న పరస్పర గౌరవం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. 90వ దశకంలో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనకు చంద్రబాబు మద్దతు ఇచ్చిన దూరదృష్టే, నేటి డిజిటల్ పాలనకు పునాది అయిందని గేట్స్ స్పష్టం చేయడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.

# మైనారిటీలంటే జగన్‌కు చిత్తశుద్ధి లేదు

- సొంత జిల్లాలో హజ్ హౌస్‌కు ఒక్క పైసా ఇవ్వలేదు
- అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి ఫరూక్ ధ్వజం
- అమరావతిలో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడి



అమరావతి(చైతన్యరథం): మైనారిటీలంటే జగన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ విరుచుకుపడ్డారు. సొంత జిల్లా కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.25 కోట్లు మంజూరు చేసి రూ.13 కోట్లతో భవన నిర్మాణం, సౌకర్యాలు ఏర్పాటు చేస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పెండింగ్ పనుల పూర్తికి ఒక పైసా కూడా విదల్చలేదని ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హజ్ హౌస్ నిర్మాణం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు.

**హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మాణం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం**

ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నడిబొడ్డున ప్రత్యేకంగా జీవో ఇచ్చి అసెంబ్లీలో పాస్ చేసి 11 అంతస్తులతో ముంబైలో ఉన్న సెంట్రల్ హజ్ హౌస్‌కు ధీటుగా చంద్రబాబు నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా హజ్ హౌస్ నిర్మించడం, సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో ఎంబార్కేషన్ సెంటర్ ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్‌పేయితో మాట్లాడి ప్రత్యేక అపాయింట్మెంట్ ఇప్పించి జస్వంత్ సింగ్‌ని పిలిపించి కేవలం 10 నిమిషాల వ్యవధిలో ఎంబార్కేషన్ సెంటర్ మంజూరు చేయించడం చంద్రబాబుకు మైనారిటీ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని గుర్తు చేశారు. నిష్ణాతులైన ఆర్కిటెక్‌లతో ప్లాన్ రూపొందించి నిర్మించిన హైదరాబాద్ హజ్ హౌస్‌ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల్లో హజ్ హౌస్‌ల నిర్మాణాలు ప్రారంభించినట్టు చెప్పారు.

**జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తిన మంత్రి**

రాష్ట్రం విడిపోయిన సందర్భంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అందుకు అనుగుణంగానే కడప జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జిల్లా కేంద్రమైన కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి చంద్రబాబు రూ.25 కోట్లు మంజూరు చేశారు. రూ.13 కోట్లు ఖర్చు చేసి భవన నిర్మాణం, ఇతర పనులు చేసినప్పటికీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ తన సొంత జిల్లాలో హజ్ హౌస్ పెండింగ్ పనుల పూర్తికి ఒక్క రూపాయి కూడా విదల్చలేదని ధ్వజమెత్తారు. జగన్ ఆ జిల్లా వాసి కాదా? మైనారిటీలపై ప్రేమ లేదా? పులివెందులలో కూడా ముస్లిం మైనారిటీలు చాలామంది ఉన్నారు కదా..కానీ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పని కూడా చేయలేదని మండిపడ్డారు. హజ్ భవనంలో కరోనా పేషెంట్లను తీసుకొచ్చి అందులో పెట్టారే తప్ప ఏ మాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. మైనారిటీలపై ఎంత ప్రేమ ఉందో స్పష్టం అవుతున్నదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కడప హజ్ హౌస్‌ను పూర్తి చేసే బాధ్యత తమదేనని, ఇందుకు చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు.

**అమరావతిలో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్**

అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో 10 ఎకరాలు కేటాయించాలని మంత్రి నారాయణను కోరినట్టు చెప్పారు. మన రాష్ట్రం- మన ఏంబార్కేషన్ సెంటర్ నుంచే హజ్‌కు యాత్రికులు వెళ్లేలా ప్రభు త్వం చర్యలు తీసుకుందన్నారు.

బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌ల నుంచి కాకుండా విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ.లక్ష రాయితీ ఆర్థిక సహకారం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. 2025లో 72 మంది యాత్రికుల కు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. ఈసారి సుమారు 540 మంది విజయవాడ కేంద్రం నుంచి బయలుదేరే అవకాశముందని తెలిపారు. కడప హజ్ హౌస్ భవనంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని భవనాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. మైనారిటీల సంక్షేమానికి చంద్రబా బు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

# టీడీపీ సీనియర్ నేత 'బోళ్ళ'కు అమెరికా వర్సిటీ గౌరవ డాక్టరేట్



రాజోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకుడు బోళ్ళ వెంకటరమణ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. యూఎస్ఏకు చెందిన 'ది అమెరికన్ యూనివర్సిటీ' సామాజిక, రాజకీయ రంగాలలో వెంకటరమణ చేస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. మంగళవారం చెన్నై టి.నగర్‌లోని సోషల్ క్లబ్‌లో జరిగిన గ్లోబల్ పీస్ సమ్మిట్ లో ది అమెరికన్ యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్, చీఫ్ రెక్టర్ డాక్టర్ మధుకిషన్ చేతుల మీదుగా వెంకటరమణ డాక్టరేట్ అందుకున్నారు. కార్యక్రమంలో ఏయూజీపీ ఏపీ చాప్టర్ పీస్ అంబాసిడర్ డాక్టర్ సీహెచ్ ఉషాకిరణ్‌రాయ్, కొండ్రు హరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ (నెల్లూరు) చైర్మన్ కె.హరినారాయణరెడ్డి, తమిళనాడు ఆర్మరీ ప్రొఫెసర్ పీకే సత్యనారాయణ, ఏయూజీపీ కర్ణాటక చాప్టర్ పీస్ అంబాసిడర్ సత్యమూర్తి, ఏపీ జానపద సంక్షేమ సంఘం చైర్మన్ డాక్టర్ మిరియాల వెంకటరమణయ్య, ఏయూజీపీ చెన్నై చాప్టర్ పీస్ అంబాసిడర్ స్టెల్లా తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో విద్యార్థుల సందడి

## - స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌తో గ్రూప్ ఫొటోలు



అమరావతి(చైతన్యరథం): భావి భారత పౌరులైన విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించేలా ఆంధ్రప్రదేశ్ శాసన సభ వేదికైంది. మంగళవారం సుమారు 300 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించి సభా వ్యవహారాలను ప్రత్యక్షంగా వీక్షించా రు. గత ఐదురోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు దాదాపు 1100 మంది విద్యార్థులు ప్రజా స్వామ్య దేవాలయాన్ని సందర్శించడం విశేషం. ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి, చట్టాల రూపకల్పన ప్రక్రియ ఏ విధం గా ఉంటుంది అనే అంశాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా గమనించారు. సభా విరామ సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో పాటు ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కామినేని శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, పత్తిపాటి పుల్లారావు, బోండా ఉమామహేశ్వర రావు తదితరులు విద్యార్థుల వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించా రు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఓపికగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావా లని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థు లతో కలిసి గ్రూపు ఫొటోలు దిగారు. చట్టసభల వాతావరణాన్ని స్వయంగా చూడటం తమకు ఎంతో జ్ఞానాన్ని ఇచ్చిందని, ఈ పర్య టన తమలో సరికొత్త స్ఫూర్తిని నింపిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- ప్రతి జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు
- ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్
- అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): విద్యుత్ ప్రమాదాల నివారణకు ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ప్రతి జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు మంజూరు చేసినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇళ్లకు సమీపంగా, ఇళ్ల పై మీదుగా వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా చోటుచేసుకుంటున్న విద్యుత్ ప్రమాదాలపై అసెంబ్లీలో నెలిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. విద్యుత్ పంపిణీ లైన్లు అన్ని నియమ నిబంధనల ప్రకారమే వేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అయితే విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసిన తర్వాత, వాటి కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్లే భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని స్పష్టం చేశారు. అవగాహన లోపం, లైన్ల కింద నిర్మాణాలే ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నా రు. గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లు లేదా స్తంభాలు ఎక్కడైనా గుర్తిస్తే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. లైన్లు లేదా స్తంభాల మార్పిడికి సంబంధీకులు దరఖాస్తు చేస్తే, పరిశీలిం చి మార్పులు చేపడతామని మంత్రి తెలిపారు. విజయనగరం జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఎంపీ నిధుల ద్వారా విద్యుత్ లైన్ల మార్పిడి చేపట్టినట్లు వెల్లడించారు. ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదని, విద్యుత్ ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి స్పష్టం చేశారు. రైతులు పామాయిల్ తోటల్లో కోత కోసే సమయంలో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొంటూ వాటి నివారణకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇకపై విద్యుత్ లైన్ల కింద ఇళ్ల నిర్మాణా లకు పంచాయతీ, మున్సిపల్ శాఖలు అనుమతులు ఇవ్వకూడదని సూచించినట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

### ఆక్వా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు ఎల్లవేళలా అండగా నిలుస్తోందని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆక్వా రైతులకు ఒకే రకమైన విద్యుత్ సబ్సిడీ అమలుపై అసెంబ్లీ లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఆక్వాకల్చర్‌కు విద్యుత్ సబ్సిడీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఆక్వాకు సంబం ధించి జోన్ – నాన్‌జోన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నా రు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను ఫిషరీస్ శాఖ సమగ్రంగా నిర్వహించిందని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవని స్పష్టం చేశారు. ఏపీఈఆర్సీ ఆదేశాల ప్రకారం ఆక్వాకల్చర్‌కు యూనిట్‌కు రూ.3.85 వసూలు చేయాల్సి ఉన్నప్పటికీ... ఆక్వా రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రూ.2.35 సబ్సిడీ భారం భరిస్తూ యూనిట్‌ను కేవలం రూ.1.50 కే అందిస్తున్నదని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో నోటిఫైడ్ ఆక్వాకల్చర్ జోన్ పేరుతో కేవలం పది ఎకరాలకే పరిమితం చేశా రని సభ్యులకు వివరించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ పరిమి తులను సవరించి రైతులకు అనుకూల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే 50 వేల అదనపు ఆక్వాకల్చర్ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 5.21 లక్షల మంది ఆక్వా రైతులు యూనిట్‌కు రూ. 1.50 చెల్లిస్తూ సబ్సిడీ ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఆక్వా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీ నేతల భూదందా



- నిరక్షరాస్యతను ఆసరా చేసుకుని మోసం
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఆవేదన
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల కార్యక్రమంలో వైసీపీ నేతల భూ దందాపై ఫిర్యాదు అందింది. గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, ఏపీ జంగం సంక్షేమ కార్పొరేష న్ చైర్మన్ వి.చంద్రశేఖర్ అర్జీలు స్వీకరించారు. వైఎస్ఆర్ కడప జిల్లా బి.కోడూరు మండలం రాచంవాండ్లపల్లి గ్రామానికి చెందిన వల్లెపు శ్రీరాములు తన సమస్యను వివరిస్తూ రెడ్డివారిపల్లె కు చెందిన వైసీపీ నాయకుడు యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి, అతని కుమారుడు ఆరెం రెడ్డి తనకు వారసత్వంగా సంక్రమించిన సర్వే నంబర్లు 1751, 1752, 1753లలోని 10 ఎకరాల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా కబ్జా చేశారు. తన భూమిని తాను కాపాడు కోవడానికి ప్రయత్నించినందుకు ఆనంద్‌రెడ్డి, అతని అనుచరులు మూడు సార్లు ఇనుప రాడ్లు, కట్టెలతో తనపై భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల నుంచి తృటిలో తప్పించుకున్న రాయచో టి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాను. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్య లు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి ఆక్రమించారు

అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామానికి చెందిన నాగమణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెం.73/1413 (1.20 ఎకరాలు), సర్వే నెం. 18/2 (1.42 ఎకరాలు) విస్తీర్ణం గల భూమి తన తండ్రి పేరున రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంది. ఇది తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తి. అయితే 2011లో అదే గ్రామానికి చెందిన వేంపాటి సన్యాసిరాజు, నెమలి బాలయ్య, ముర్ల పెద్దారెడ్డి, పాము పొబ్బమ్మ అనే వ్యక్తులు ఆక్రమించారు. గతంలో ఈ భూమిపై వివాదం తలెత్తినప్పుడు ఫిర్యాదు చేయగా "విచారణ పూర్తయ్యే వరకు ఎవరూ ఆ భూమిలోకి వెళ్లకూడదు" అని ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కానీ అధికారుల కళ్లు గప్పి నిబంధనలకు విరుద్ధంగా 2012లో ఈ భూమిని అక్రమంగా తమ పేరుపై చేయించుకున్నారు. తమ తండ్రి పేరున ఉన్న రికార్డులను కాదని, విచారణ సమయంలో దౌర్జన్యంగా తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### చదువులేదని భూమిని అక్రమంగా తీసుకున్నారు

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగు వానిలంక గ్రామానికి చెందిన వింజమూరి నాగమణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..వరుసకు బావ అయిన చిక్క పెంటయ్య (ఆజన్న బ్రహ్మాచారి) తమ గ్రామంలోని సర్వే నెం. 63–3బి లోని 0.54 సెంట్ల భూమిని తన పేరున రిజిస్టర్ వీలునామా (నెం. 23/1992, తేదీ:03-03-1992) ద్వారా నరసాపురం రిజిస్టర్ ఆఫీసులో రాసిచ్చారు. ఆయన మరణానంతరం సదరు భూమి తమ స్వాధీనంలోనే ఉంది. తాను వ్యవసాయం చేయడానికి వీలు పడక అదే గ్రామానికి చెందిన ఇనుకొండ మాణిక్యాలుకు కౌలుకు ఇచ్చారు. అయితే మాణిక్యాలు యలమంచిలి తహసీల్దార్ కార్యాల య సిబ్బందిని ప్రలోభపెట్టి తనకు తెలియకుండానే ఆ భూమిని తన పేరున ఖాతా నెంబరు 2061గా రికార్డులలో నమోదు చేయించుకున్నారు.

ఈ భూమి కొంత భాగం ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయానికి చెందినదని, ధూప దీప నైవేద్యాలకు వాడుతు న్నారని అధికారులు చెబుతున్నారు. తాను చదువుకోలేదని చెప్పి కౌలుదారుడు, అధికారులు కలిసి తన భూమిని అక్రమంగా దారి మళ్లించారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారు

సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ నడింప ల్లి గ్రామ పరిధిలో సర్వే నెం.1–3లోని 5.00 ఎకరాల విస్తీర్ణం గల భూమికి 1993 సంవత్సరంలోనే ప్రభుత్వం తమ తండ్రికి డీ-పట్టా మంజూరు చేసింది. గత 30 నుంచి 40 ఏళ్లుగా ఈ భూమిలోనే వారు గుడిసె వేసుకుని నివాసం ఉంటున్నాం. పొలం లో బోరు బావి వేయించుకోవడమే కాకుండా సదరు పట్టా భూమిపై బ్యాంకు రుణం కూడా పొంది సాగు చేసుకుంటున్నాం. ప్రస్తుతం అక్కడ షెడ్డు వేసుకుని నివసిస్తుండగా కొందరు వ్యక్తులు తరచూ వచ్చి ఆ భూమి తమదేనంటూ ఖాళీ చేయాలని బెదిరిస్తు న్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జర గలేదు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించా లని కోరాడు.

### రికార్డుల తారుమారు..భూమి దొంగ రిజిస్ట్రేషన్

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వ గ్రామా నికి చెందిన గాంధీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమ గ్రామ పరిధిలోని సర్వే నెం.71 లో గల 0.05 సెంట్ల నివేశన స్థలాన్ని (ప్లాట్ నెం.92) ప్రభుత్వం 16.07.1985న ఉత్తర్వు నెం.82/85 ద్వారా తమకు మంజూరు చేసింది. గత 40 ఏళ్లుగా ఈ స్థలం తన స్వాధీనంలో ఉంది. ఏ మాత్రం సంబంధం లేకపోయినా అదే గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు తన కుమారుడైన బత్తుల ఏసు రాజు పేరు మీద 03.02.2021న విస్సన్నపేట సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయంలో దస్తావేజు నెం. 636/2021తో దొంగ రిజిస్ట్రేష న్ చేయించారు. తన హక్కులను కాలరాస్తూ.. రికార్డులను తారు మారు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరాడు.

చైతన్యరథం

# నేటి నుంచి శనగల కొనుగోళ్లు ప్రారంభం

**- 15 రోజుల లోపు రైతులకు నగదు చెల్లింపులు**
**- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి(చైతన్యరథం): రైతులకు గిట్టుబాటు ధర కల్పించ డమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రి త్వ శాఖ అనుమతితో రబీ సీజన్ 2025-26లో పండించిన శనగలను NAFED, NCCF\ ద్వారా 94,500 మెట్రిక్ టన్నుల శనగల కొనుగోళ్లకు ధర మద్దతు పథకం (పీఎస్ఎస్) అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి మంగళవారం ఆదేశాలు అందాయని, బుధవారం నుంచి సీఎం ఏపీపీ ద్వారా అన్ని జిల్లాల్లో కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఉన్న డీఎల్‌పీసీలు కొనుగోళ్లను పర్యవేక్షిస్తా యని, అవసరమైన మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేసినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయం, ఉద్యానవనం, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయిస్ తదితర శాఖల సమన్వయంతో రైతు సేవా కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతాయని తెలిపారు. పీఏసీఎస్, ఎఫ్‌పీవోలు, స్వయం సహాయక సంఘాలు వంటి విశ్వసనీయ ఉప ఏజెన్సీలను రంగంలోకి దింపి పారదర్శ కంగా కొనుగోళ్లు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సీజన్‌లో సుమారు 3.25 లక్షల హెక్టార్లలో శనగల సాగు జరి గిందని, దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచ నా ఉన్నట్లు వివరించారు. రైతులు తమ ఉత్పత్తిని సమీప RSKలలో నమోదు చేసుకోవాలని, సీఎం ఏపీపీ ద్వారా షెడ్యూల్ ప్రకారం కొనుగోళ్లు చేపడతామని తెలిపారు. కొనుగోలు చేసిన శనగలను సీడబ్ల్యూసీ/ఎస్‌డబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేస్తామని, రైతులకు చెల్లింపులు 15 రోజుల లోపు నేరుగా అందేలా చర్యలు తీసుకుం టామని భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



# కల్తీ మద్యం పాపం జగన్‌రెడ్డిదే

- **ప్రజలపై రుద్ది వేల కోట్లు దోచుకున్నారు**
- **ఎక్సైజ్ శాఖను దోపిడీకి కేంద్రంగా మార్చారు**
- **అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర**

అమరావతి(చైతన్యరథం): దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని, ఏ పాలకుడు ఆలోచించలేని దుర్మార్గమైన ఆలోచనతో ప్రజల నెత్తిన కల్తీ మద్యం రుద్ది జేబులు నింపుకున్న నాయకుడు జగన్ రెడ్డి అని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. 2019-24 మధ్య కాలంలో ఇతర రాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రవాణా, వాహనాల స్వాధీనం గురించి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. కల్తీ మద్యం వ్యవహారం వెనుక కింగ్ పిన్ వెనకున్న కింగ్ ఎవరో బయట పెట్టాలని ఎమ్మెల్యే సూచిం చారు. అదే సమయంలో మద్యం తయారీ కంపెనీల నుంచి కమీషన్ల రూపంలో మద్యం కేసుపై రూ.250, బీరు కేసుపై రూ. 150 తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. నాసిరకమైన మద్యం కారణంగా పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా జరిగిందని, ఆ సమయంలో వేలాది వాహనాలు సీజ్ చేశారన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదానికి అమాయక ప్రజలకు చెందిన వాహ నాలు సీజ్ అయ్యాయి. ప్రధానంగా ఆటో లాంటి వాహనాలను విడుదల చేసి వారి జీవనోపాధి కాపాడాలని కోరారు. దీనికి మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలతో మద్యం వ్యాపారం మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికా రంలోకి వచ్చి.. దశల వారీ మద్య నిషేధం అన్నారు. ధరలు పెంచితే వినియోగం తగ్గుతుంది అనే వింత వాదన తీసుకొచ్చి అడ్డగోలుగా ధరలు పెంచారు. తర్వాత మద్యం వ్యాపారంతో సంబంధం లేని వ్యక్తుల్ని వ్యాపారంలోకి తీసుకొచ్చారు. అప్పటి వరకు ఉన్న బ్రాండ్లను తరిమేసి సొంత బ్రాండ్లను తీసుకొచ్చి, వాటినే అమ్మేలా ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు ఏర్పాటు చేశారు. నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, ధరలు భారీగా పెరగడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా పెరి గింది. మరోవైపు నాటు సారా తయారీ కూడా పెరిగింది. ఫలితం గా జంగారెడ్డి గూడెంలో 22 మంది యువకులు బలైపోయారు. లక్షలాది మంది కిడ్నీ, లివర్ వ్యాధులతో ఇప్పటికీ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. గత ఐదేళ్లలో సుమారు రూ.3500 కోట్లకు పైగా మద్యం కుంభ కోణం జరిగిందని, ఆ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్ సంద ర్భంగా సుప్రీంకోర్టు కూడా వ్యాఖ్యానించింది. గత ఐదు సంవత్సరాల్లో జరిగిన మద్యం కుంభకోణం మొత్తాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్వేతపత్రం రూపంలో విడుదల చేశాం. ప్రభుత్వ



షాపుల పేరుతో ఖజానాకు చేసిన నష్టాన్ని స్పష్టంగా పేర్కొన్నామని తెలిపారు.

**కూటమి వచ్చాక నూతన మద్యం పాలసీ**

కూటమి అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ప్రకటించాం. నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంచడంతో పాటుగా, పాత బ్రాండ్లను పునరుద్ధరించాం. పైగా ప్రతి మద్యం బాటిల్‌ను 13 రకాలుగా పరీక్షిస్తున్నాం. డిస్టిలరీల నుంచి షాపు ల్లోకి వచ్చే ప్రతి బాటిల్ ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో ట్రాక్ చేస్తున్నాం. ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేశాం. ఫలితంగా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అక్రమ రవాణా తగ్గడంతో పాటు పొరుగు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి. నవోదయం 2.0 కార్యక్రమంతో నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం. కూటమి ప్రభుత్వంలో అమలవు తున్న మద్యంపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ములక లచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వం పై నిందలేసేందుకు ప్రయత్నించారు. ఈ కేసుల్లో ఏకంగా గతం లో మంత్రులుగా పని చేసిన వారే ప్రత్యక్ష పాత్ర పోషించడం సిగ్గు చేటు. 2019 జూన్ 1 నుంచి 2024 జూన్ 30 మధ్య కాలంలో 29 కల్తీ మద్యం కేసులు నమోదు కాగా 191 మందిని అరెస్టు చేసి 9055 లీటర్ల కల్తీ మద్యం, 2465 లీటర్ల స్పిరిట్, 34 వాహనాలు సీజ్ చేశారు. 31,057 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కేసులు నమోదు చేసి 5,81,963 లీటర్ల మద్యం, 10,239 వాహనాలను సీజ్ చేశాం. 2019 జూన్ 1 నుంచి 2026 జనవరి వరకు 26,846 వాహనాలు స్వాధీనం చేసుకోగా అందులో 4358 వాహనాలను విడుదల చేశాం. 18,047 వాహనాలు వేలం వేశాం. ఇంకా 4441 వాహనాలను త్వరలో విడుదల చేస్తామని సమాధానమిచ్చారు.

# సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేద్దాం

***పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్***

విజయవాడ (చైతన్యరథం): సాంస్కృతిక, పర్యాటక, ఫిల్మ్ టూరిజం విభాగాలను సమన్వయం చేస్తూ "ఆరెంజ్ ఎకానమీ"ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. జూన్ లేదా జూలై మాసాల్లో దీనిపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిద్దామన్నారు. "ఆరెంజ్ రెవల్యూషన్" ద్వారా రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాలని పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో శాఖాపరమైన అంశాలపై సాంస్కృతిక శాఖ అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో కవులు, కళాకారులకు అత్యున్నత గౌరవం దక్కుతోంది. సాంస్కృతిక శాఖ 365 రోజులూ క్రియాశీలంగా పని చేస్తూ, కళాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది. ప్రతి వారం దేవాలయాల్లో, హ్యాపీ సండే వంటి వేదికల్లో స్థానిక కళాకారులకు ప్రదర్శన ఇచ్చే అవకాశం కల్పిస్తామని సాంస్కృతిక శాఖ అధికారులకు హామీ ఇచ్చారు.. కళలను కేవలం ప్రదర్శనలుగా కాకుండా, ఒక సుస్థిర ఆర్థిక వనరుగా మార్చాలని సూచించారు..వచ్చే ఉగాది పురస్కారాల ఎంపికలో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా, క్షేత్రస్థాయిలో నిజమైన ప్రతిభ ఉన్న కళాకారులను గుర్తించి సత్కరించాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి తుది జాబితాను ప్రకటించాలని ఆదేశించారు. కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకాన్ని పునరుద్ధరించాలని అధికారులు కోరగా రాష్ట్ర వారసత్వ సంపదైన కూచిపూడి నృత్యాన్ని అట్టడుగువర్గాలకు చేరవేయడమే లక్ష్యంగా గతంలో



అమలు చేసిన 190 మంది కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకాన్ని పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. 2019లో నిలిపివేసిన ఈ పథకం వల్ల వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని, దీన్ని పునరుద్ధరించడం ద్వారా కళాకారులకు ఉపాధి దొరకడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ శాస్త్రీయ నృత్య వైభవం ప్రపంచవ్యాప్తం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కళాకారులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలని కోరగా మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. తెలుగు వారి సొంతమైన పద్యనాటకానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ఒక కోర్సును రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఉగాది నుంచి వారంలో మూడు రోజుల పాటు అతిథి ఉపాధ్యాయులతో క్లాసులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నాటక పరిషత్తులకు ప్రత్యేక గ్రాంట్లు కేటాయించే విషయంపై చర్చించారు. రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచి ఏర్పాటుకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సుముఖత వ్యక్తం చేసినట్టు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు బడ్జెట్ విషయమై అధికారులు అడిగారు. సౌత్ కల్చర్ జోన్‌కి పెండింగ్ ఉన్న రూ.3.65కోట్ల నిధులపై చర్చించారు. కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్న సంగీత కళాశాలలకు ప్రభుత్వ భవనాలు కేటాయించాలని, ప్రతి జిల్లాకు ఒక మ్యూజిక్ కాలేజ్ ఉండాలని చర్చించారు. కోనసీమ ప్రభల తీర్థానికి అధికారిక గుర్తింపు వచ్చేందుకు కృషిచేసిన అధికారులను అభినందిస్తూ... వచ్చే ఏడాది మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. గిరిజన ప్రాంతాల్లో వారి సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా 'గిరిజన ఉత్సవ్' నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే గోదావరి, కృష్ణా పుష్కరాల్లో సాంస్కృతిక శాఖ క్రియాశీలక పాత్రపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ లతో చర్చించనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో అంతరించిపోయిన కళలు, సాంస్కృతిక రంగాలకు పునర్ వైభవం కల్పించి, కళాకారులను గౌరవంగా సత్కరించి రాష్ట్ర సాంస్కృతిక రంగానికి పునరుజ్జీవం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతకుముందు మంత్రి దుర్గేష్ ఘంటసాల సంగీత కళాశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి బోధనా తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగడి మల్లికార్జునరావు, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని, జానపద కళల అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, మేనేజరు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్యరథం

# రూ.194 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

- **976 పీహెచ్‌సీల భవనాలకు మరమ్మతులు చేపట్టాం**
- **గ్రామీణ వైద్యసేవలకు 2500 డాక్టర్లు, సిబ్బంది భర్తీ**
- **త్వరలో మరో 110 మందిని నియామకానికి చర్యలు**
- **వ్యక్తి ఆధారిత సేవలకు 'సంజీవని'ని సీఎం తీసుకొచ్చారు**
- **శాసనమండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రూ.194 కోట్ల వ్యయం తో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీలు) నిర్మాణం జరు గుతోందని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 1144 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేస్తున్నాయని, వాటికి సొంత భవనాలున్నాయని మంత్రి తెలిపా రు. మరో 88 పీహెచ్‌సీలను మంజూరు చేశామని, వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. శాసన మండలిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు సంబం ధించి పలువురు సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పా రు. 12 పీహెచ్‌సీలకు కొత్త భవనాలు అవసరమని గుర్తించామని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేదలకు విస్తృతమైన వైద్యసేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరింత పటిష్టం చేశామన్నారు. 976 పీహెచ్‌సీ భవ నాలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టామని, అలాగే 152 కొత్త పీహెచ్‌సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకు న్నామని వివరించారు.

**త్వరలో 110 మంది డాక్టర్ల నియామకం**

గ్రామీణ ప్రాంతాల్లో 1144 పీహెచ్‌సీలు, పట్టణ ప్రాంతాల్లో 560 యుపిహెచ్‌సీలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు మరింత చేరువ చేసేం దుకు ఇటీవల 2500 మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందిని నియమించామని, మరో 110 మంది డాక్టర్లను త్వరలో నియ మించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి సభకు తెలిపారు. వ్యక్తి ఆధారంగా (ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు) ముందస్తు ఆరోగ్య సంరక్షణా చర్యల్ని(ప్రివెంటివ్ హెల్త్ కేర్) చేపట్టాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సంజీవని' కార్యక్రమాన్ని తీసుకొచ్చా రని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కావాల్సిన సిబ్బంది నియామకానికి టాటా ఎండీ తోనూ, అదేవిధంగా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం గేట్స్ ఫౌండేషన్‌తోనూ ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుందని వివరించారు. సంజీవని కార్యక్రమం అమలులో భాగంగా సిబ్బంది అందరికీ శిక్షణ కూడా ఇచ్చినట్టు చెప్పారు.

**కొత్తగా 19 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశాం**

పీహెచ్‌సీల్లో అవకాశం ఉన్నచోట శిక్షణ పొందిన డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ ప్రసవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రసవాలు చేసేందుకు అల్ట్రా స్కాన్లు, టిఫా స్కాన్ల అవసరముం టుందని, 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవి జరుగుతున్నాయ న్నారు. ప్రతిఒక్కరి హెల్త్ రికార్డును డిజిటలైజ్ చేయాలనే ఉద్దేశం తో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) యూనిక్ ఐడీని కూడా క్రియేట్ చేస్తున్నామని వివరిం చారు. ప్రభుత్వం వచ్చాక 19 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. పీహెచ్‌సీలలో డయాల సిస్ సెంటర్లు లేవని, సీహెచ్‌సీల్లోనే ఉన్నాయని సభకు వివరించారు.

# త్వరలో బీసీ హాస్టళ్లలో 1433 పోస్టుల భర్తీ

- **కొత్తగా 10 ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటు**
- **జూనియర్ కళాశాలలుగా బీసీ గురుకులాలు**
- **వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యం**
- **ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి అవకాశం**
- **చేనేత, మర మగ్గాలు, సెలూన్లకు ఉచిత విద్యుత్**
- **20 నెలల్లో పథకాలతో రూ.31,331 కోట్లు**
- **జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం**
- **అసెంబ్లీలో మంత్రి సవిత సమాధానం**



అమరావతి(చైతన్యరథం): త్వరలో బీసీ హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బంది, 142 మంది అదనపు వంట వారిని, కమాటీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆరు గురుకుల పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయబోతున్నామని వివరించారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నామని, ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం-2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మంది బీసీ లబ్ధిదారులకు రూ.31,331.25 కోట్లు అందించామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగ ళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ ప్రశ్నకు మంత్రి సవిత స్పందించారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రెండు కళ్లు. బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. 2014-19లోనూ, ప్రస్తుతం బీసీలను అన్ని విధాలా ఆదుకోడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారు. త్వరలో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారని వెల్లడించారు. బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నామ న్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామిక వేత్త అనే పాలసీ ద్వారా బీసీలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యమిస్తున్నా రని తెలిపారు.

**త్వరలో 10 ఎంజేపీ గురుకులాల స్థాపన**

1,100 బీసీ సంక్షేమ హాస్టళ్లలో 84,446 మంది విద్యార్థులకు వసతి, 109 ఎంజేపీ గురుకులా పాఠశాలల్లో 39,832 మందికి వసతితో పాటు విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. పీఎం-యశ్వసీ పథకం కింద 3,05,840 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రూ.145 కోట్లు విడుదల చేశాం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హాస్టళ్లు, గురుకులాల్లో యూపీఎస్‌లు, ఆర్వో ప్లాంట్లు, దోమ తెరలు, వంటగది పాత్రలు వంటి సౌకర్యాలు అందించడానికి రూ.69.33 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ.160.60 కోట్లతో ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టమాన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద హాస్టళ్ల లో 971 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ పనుల న్నీ పురోగతిలో ఉన్నాయన్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్రాక్ సూట్లు, బూట్లు అందించామన్నారు.

కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, 6 ఎంజేపీ గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయ బోతున్నామని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు (ఎంటీ ఎఫ్) కోసం రూ.420.72 కోట్లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ (ఆర్టీఎఫ్) కోసం రూ.933.76 కోట్లు కేటాయించామని తెలిపారు.

**జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం**

రాష్ట్రంలో 13 బీసీ స్టడీ సర్కిళ్లతో పాటు విజయవాడలోని గొల్లపూడిలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశామని తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ కోసం 6,364 మందికి ఉచిత శిక్షణ ఇవ్వగా, 281 మంది టీచర్లగా ఎంపికయ్యారని చెప్పారు. 13 ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో బీసీ భవనాలను మంజూరు చేయగా చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఆ భవన నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఏలూరు, నెల్లూరు, కర్నూలులో పనులు పురోగతిలో ఉన్నాయని, ఆయా భవనాల నిర్మాణాలకు రూ.18.69 కోట్లు అవసరమై ఉందని తెలిపారు.

**20 నెలల్లో బీసీలకు రూ.31,331 కోట్ల పంపిణీ**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం-2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామా జిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మందికి రూ.31, 331.25 కోట్లు అందించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకార కార్పొరేషన్‌ను స్థాపించామన్నారు.

గీత కులాలకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టు వివ రించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అం దించబోతున్నట్టు చెప్పారు. సెలూన్లు ఉన్న నాయీ బ్రాహ్మణులకు 150 నుంచి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ పెంచినట్టు తెలిపారు.

# ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మార్పిడికి రూ.150 కోట్లు

- **గోదావరి డెల్టా ఆధునికీకరణకు చర్యలు**
- **నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు**
- **అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు**

అమరావతి(చైతన్యరథం): ధవళేశ్వరం బ్యారేజ్ కొత్త గేట్ల ఏర్పాటుకు సంబంధించి రూ.150.09 కోట్లు కేటాయించినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 10.13 లక్షల ఎకరాలకు సాగు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలు తీర్చే ధవళేశ్వరం బ్యారేజ్‌పై తమ ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ డెల్టా వ్యవస్థకు గుండె వంటిదని పేర్కొన్నారు. 2014లో నాటి టీడీపీ ప్రభుత్వం గోదా వరి డెల్టా ఆధునికీకరణ కింద రూ.31.77 కోట్లతో 175 గేట్ల లో 58 కొత్త గేట్లు ఏర్పాటు చేసిన సంగతి ఆయన సభ దృష్టికి తెచ్చారు. అలాగే 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన 117 గేట్లు మార్చడానికి రూ.150.09 కోట్ల నిధులు మంజూరు చేశామని చెప్పారు. అయితే దురదృష్టవ శాత్తు 2019-24 మధ్యకాలంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వాన్ని బ్యారేజ్ ప్రమాదంలో ఉందని సీడబ్ల్యూసీ హెచ్చ రించినా కూడా పట్టించుకోలేదన్నారు. నాడు బ్యారేజ్‌కు నిధులిచ్చిన చంద్రబాబే..మరలా నేడు ధవళేశ్వరం బ్యారేజ్‌కు కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్లు నిధులిచ్చారని గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరిలో కాటన్ బ్యారేజ్ గేట్లు మార్పిడికి సంబంధించి టెండర్లు కూడా పిలిచామని తెలిపారు. గోదావరి డెల్టా కాలువల్లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్టాప్ లాగ్ గేట్లను వినియో గిస్తూ దశలవారీగా పనులు చేస్తామని సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గోదావరి డెల్టాలో ముంపు సమస్య, లాకులు, గేట్ల మరమ్మత్తులకు సమగ్ర డిపిఆర్ తయా రు చేయడానికి, లైడార్ సర్వే కోసం 13.4 కోట్లు కేటాయించా మన్నారు. ప్రస్తుతం ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఏరియల్ లైడార్ సర్వే జరుగుతోందని చెప్పారు. గోదావరి డెల్టాలో శివారు భూములకు నీరు అందడం లేదని సభ్యులు చెప్పిన సమాచారా నికి తక్షణం స్పందించామన్నారు. ఈస్టర్న్



డెల్టాకు 2200, సెంట్రల్ డెల్టాకి 1500, వెస్టర్న్ డెల్టాగ్ 4100 క్యూసెక్కులు నీటిని విడుదల చేసి నీటి ఎద్దడి నివారిస్తున్నామని చెప్పారు.

# ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చే బడ్జెట్

- వైసీపీ నేతలు విచక్షణ మరిచి మాట్లాడుతున్నారు
- అందుకే ప్రజలు వారిని ఛీకొడుతున్నారు
- గణాంకాలు కాదు..అది విజన్ డాక్యుమెంట్
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసి వైసీపీ నాయకులకు కళ్లు తిరుగుతున్నాయని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. తమ పాలనలో ఇటువంటి బడ్జెట్ ఇచ్చి ఉంటే ఈరోజు ప్రతిపక్ష హోదా ఇవ్వండి అని అడుక్కునే పరిస్థితి వచ్చి ఉండేవారం కాదేమో అని మథన పడుతున్నారు. అందుకే విచక్షణ మరిచి మాట్లాడుతూ బడ్జెట్ మీద కామెంట్ చేయాలి కదా అని సాకులు వెతుక్కుంటూ చేస్తున్న విమర్శలకు ప్రజలు ఛీకొడుతున్నారు.. ఇంత అద్భుతమైన బడ్జెట్ ను మునుపెన్నడూ చూడలేదని అన్ని వర్గాల ప్రజల ఆశలను ఆకాంక్షలను ఈ బడ్జెట్ నెరవేరుస్తుందని ముఖ్యంగా మహిళలకు, గిరిజనులకు, రైతుల సంక్షేమ అభివృద్ధిలో పెద్దపీట వేసినందుకు ప్రజలంతా ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ-భవిష్యత్తుకు ఈ బడ్జెట్ ఊపిరి.. ఇది గణాంకాల పుస్తకం కాదు. కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు వచ్చే విజన్ డాక్యుమెంట్.. మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ ఇది. రాష్ట్ర భవిష్యతు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం రూపొం దించడం జరిగింది.

**ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తెచ్చే బడ్జెట్**

బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారి శ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిని అభినందిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించ డం అభినందనీయం. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందని పేర్కొన్నారు.

**సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు**

గత ఏడాది బడ్జెట్లో రూ.300 కేటాయించి మామిడి, ఉల్లి, కోకో, పొగాకు రైతులకు కేటాయింపులకు మించి రూ.1200 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి కింద ఆదుకోవడం జరిగింది. ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో ధరల స్థిరీకరణకు ఖర్చు చేసింది రూ.880 కోట్లు మాత్రమే. సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.18,224 కోట్లు కేటాయిం చడం జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4 వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించడం జరిగింది.

**సంక్షేమానికి రూ.91,527 కోట్లు**

సంక్షేమానికి గత ఏడాది రూ.41,726 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.53,190 కోట్లు కేటాయించాం. అన్నివర్గాల సమగ్ర సంక్షేమా నికి పునాది వేసేలా నిధులు కేటాయించినట్లు తెలిపారు. బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.20,644 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.9,190 కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.6,090 కోట్లు, మహిళ, శిశు, వికలాంగుల సంక్షే మానికి రూ.4,582 కోట్లు కలిసి మొత్తం సంక్షేమానికి రూ.91,527 కోట్లు కేటాయించాం. గతంలో ఏ ప్రభుత్వం ఇంత సంక్షేమానికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవు. ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ. 10,669 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ.11,118 కోట్లు కేటాయించాం. పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు కేటాయిం చడం విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత అద్దం పడుతుంది. మౌలిక వసతుల కల్పనకు రూ.1500 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,567 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ.1,232 కోట్లు కేటాయించాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌కు రూ.27,719 కోట్లు, పంచాయితీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ రూ.11 వేల కోట్లు ప్రభుత్వమే ఇస్తుంది. ఆక్వా సబ్సిడీగా రూ.890 కోట్లు ఖర్చు చేసింది. గృహనిర్మాణ శాఖకు రూ.6,357 కోట్లు, వైద్యశాఖకు రూ.19,306 కోట్లు, పౌరసరఫ రాలకు రూ.3,821 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.19,306 కోట్లు, పురపాలక శాఖకు రూ.14,538 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6600 కోట్లు కేటాయించారు.

**మున్సిపల్ పట్టణాభివృద్ధికి రూ.14,539 కోట్లు**

గత ప్రభుత్వం 12.3% వడ్డీతో అప్పులు చేయగా కూటమి ప్రభుత్వం దానిని 9%కు తగ్గించడం జరిగింది. కోర్టు భవనాలు, నివాస గృహాల నిర్మాణానికి, న్యాయ వ్యవస్థకు రూ.349 కోట్లు కేటాయించాం. 100 కొత్త కోర్టులను కూడా ఆమోదించాం. మున్సిపల్ పట్టణా భివృద్ధికి రూ.14,539 కోట్లు కేటాయించాం. కూటమి ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. కార్మిక శాఖకు రూ.735 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. విజన్ 2047 లక్ష్యంగా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తోంది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగు నీటి రంగం, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షి స్తూ బడ్జెట్ రూపొందించిన ప్రభుత్వాన్ని మరోసారి అభినందిస్తు న్నా. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుందని వివరించారు.

## 118 మంది వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు

- ఖాళీల్లో 45 శాతం భర్తీ.. ఇంకా 18 శాతం ఖాళీలు
- సూపర్‌స్పెషాలిటీ విభాగాల్లో 65 శాతం ఖాళీలు
- భర్తీకి చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధానా సుపత్రుల్లో పనిచేసే 118 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు పదో న్నతులు కల్పిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. 10 క్లినికల్ విభాగాల్లో 81 మందికి, నాన్ క్లినికల్ విభాగాల్లో 37 మందికి, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఇద్దరికి పదోన్నతి లభిం చింది. ఈ ప్రక్రియ ద్వారా ఖాళీల్లో 45 శాతం ప్రొఫెసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పదోన్నతులు, పోస్టింగ్ ప్రతిపాదనలను మంగళవారం ఆమోదించారు. నియమాల ప్రకారం ప్రొఫెసర్ల ఖాళీలను అసోసి యేట్ ప్రొఫెసర్లకు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది.

**ఖాళీలు, భర్తీల వివరాలు**

క్లినికల్, నాన్ క్లినికల్, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో మొత్తం 804 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా, అందులో 262 పోస్టు లు (33 శాతం) ఖాళీలు ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో మొత్తం 155 పోస్టులుండగా అందులో 100 (65 శాతం) ఖాళీలు ఉన్నాయి. నియమాల ప్రకారం పదోన్నతికి అర్హులైన వారు లేనందున కేవలం పిడియాట్రిక్ సర్జరీ, మెడికల్ ఆంకాలజీ విభాగాల్లో ఒకరు చొప్పున మాత్రమే పదోన్నతికి అర్హులయ్యారు. 17 క్లినికల్ విభాగాల్లో మొత్తం 455 ప్రొఫెసర్ల పోస్టులుండగా 122 (27 శాతం) ఖాళీలు ఉన్నాయి. తాజా ప్రమోషన్లతో ఈ విభాగాల్లో 81 మంది వైద్యులు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. 8 నాన్ క్లినికల్ విభాగాల్లో 194 పోస్టులకు గాను 37 ఖాళీలు (19 శాతం) ఉండగా 35 ఖాళీలను ప్రమోషన్లతో భర్తీ చేశారు.

**సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఖాళీలు**

13 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో మంజూరైన మొత్తం 155 స్థానాలకు గాను 100 (65 శాతం) ఖాళీలు ఉండడంపై మంత్రి ఆందోళన వెలిబుచ్చారు. మూడేళ్ల బోధనానుభవం ఉన్న అసోసి యేట్ ప్రొఫెసర్లకు మాత్రమే ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించాలన్న నియమం ఉంది. ఈ మేరకు 10 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో పదోన్నతికి అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో కేవలం ఇద్దరికి మాత్రమే పదోన్నతి లభించింది. సూపర్ స్పెషాలిటీ సేవలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఈ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి తగు మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. సర్జిక ల్ ఆంకాలజీలో మొత్తం 19 పోస్టులు ఖాళీగా ఉండడం, మెడికల్ ఆంకాలజీ 17 ఖాళీలు (మొత్తం స్థానాలు 18), నెఫ్రాలజీలో 14 (17 స్థానాలు), యూరాలజీలో 13 (19 స్థానాలు), న్యూరాలజీలో 11 (16 స్థానాలు), న్యూరో సర్జరీలో 9 (17 స్థానాలు), కార్డియాలజీలో 7 (12 స్థానాలు) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడం ఆమోదయోగ్యం కాదన్నారు. మంగళవారం 118 మందికి పదోన్నతులు కల్పించగా ఇంకా 144 ప్రొఫెసర్ పోస్టులు (18 శాతం) ఖాళీలు ఉన్నాయి.

### త్వరలో ప్రధాని మోదీ చేతులమీదుగా

## రాయనపాడు రైల్వేస్టేషన్ ప్రారంభం

- కొండపల్లి స్టేషన్ అభివృద్ధికి రూ.10 కోట్లు
- త్వరలో విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునీకరణ
- ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
- రైల్వే ప్రాజెక్టులపై డీఆర్ఎంతో సమావేశం



విజయవాడ(చైతన్యరథం): అమృత భారత స్టేషన్ పథకం కింద ఆధునీకరణ పనులు పూర్తి చేసుకున్న రాయనపాడు రైల్వే స్టేషన్ త్వరలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్‌లో రెండు ప్లాట్‌ఫామ్స్ విస్తరణతో పాటు మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనుల నిమిత్తం సుమారు రూ.10 కోట్లు నిధులు మంజూరు కాగా పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. ఇక కొండపల్లి రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ 2.0 కింద కూడా దీన్ని తీసుకురాబోతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం, పురోగాభివృద్ధికి సంబంధించి డీఆర్ఎమ్ కార్యాలయంలో మంగళవారం డీఆర్ఎం మోహిత్ సోనాకియా తో పాటు ఇతర రైల్వే అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చక్కటి అవకాశాలు కల్పించిందని తెలిపారు. అత్యధిక వేగంతో నడిచే బుల్లెట్ ట్రైన్స్, ఫాస్ట్ ట్రైన్ ప్రాజెక్టులు పుణె-హైదరాబాద్, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, బెంగళూరు-చెన్నై మార్గాల్లో ప్రతిపా దించడం ద్వారా దక్షిణ భారత రవాణా వ్యవస్థకు పూర్తిగా కొత్త దిశ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్రానికి కీలక ప్రాజెక్టులు సాధ్యపడటానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతో వుందన్నారు. వాంబే కాలనీ వాసుల కల నెరవే రబోతుందన్నారు. వాంబే కాలనీ – మధురనగర్ మధ్య గల కలకత్తా – చెన్నై రైల్వే లైన్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి సంబంధించి విజయవాడ నగర పాలక సంస్థకు ఉత్తరం రాయడం జరిగిందని, అక్కడ పొజిషనింగ్ ఆఫ్ డ్రైనేజ్ మార్పు మని కోరగా మార్చుడానికి నగర పాలక సంస్థ కూడా సిద్ధంగా ఉందని తెలిపారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ అభివృద్ధి కోసం రూ.834 కోట్లు కేటాయించటం జరిగిం దన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌ను మొట్టమొదటిసారిగా ఇండియాలోనే పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే విజయవాడ -బెంగళూరు వందే భారత్ స్లీపర్ కోచ్ కూడా రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జర్నలిస్ట్ రైల్వే పాసుల అంశం డీఆర్ఎమ్ పరిధిలో లేదని, రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళతానని ఒక ప్రశ్నకు సమాధానం గా బదులిచ్చారు.

చైతన్యరథం

# పవిత్రంగా ప్రసాదం!

## ఆవు నెయ్యి కొనుగోలులో పారదర్శకత - నాణ్యతకు పెద్ద పీట





తిరుమల (చైతన్యరథం): 2024కి ముందు శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై వచ్చిన విమర్శలు, భక్తుల అనుమానాలను పరిగణలోకి తీసుకుని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటైన టీటీడీ బోర్డు నెయ్యి కొనుగోలు విధానంలో విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ఈ మేరకు విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ముఖ్యాంశాలివీ...

**సేకరణ పరిధి:** రవాణా సమయంలో నెయ్యి నాణ్యత దెబ్బతినకుండా ఉండేందుకు, గతంలో ఉన్న 1500 కి.మీ. సేకరణ పరిధిని 800 కి.మీకు తగ్గించారు.

**సాంకేతిక పర్యవేక్షణ:** నెయ్యి రవాణా చేసే ట్యాంకర్లకు తప్పనిసరిగా జీపీఎస్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేశారు.

**నాణ్యత పరీక్షలు:** డైరీ ప్రాసెసర్ల తయారీ సిద్ధతను అంచనా వేసేందుకు ఎంఆర్ఎల్ స్కోర్ బోర్డు విధానాన్ని ప్రవేశపెట్టారు.

**ప్రామాణికాలు:** ఎఫ్ఎస్ఎస్ఆర్ నిబంధనలతో పాటు, మిల్క్ ఫ్యాట్ ప్యూరిటీ పరీక్షలను (ISO 17678:2019) సెన్సరీ పారామీటర్స్ (IS Code: 7770:1975) కఠినతరం చేశాము.

**టెండర్ల ప్రక్రియ:** 2024 నుంచి 2025 మధ్య కాలంలో గుత్తాధిపత్యానికి తావివ్వకుండా ఏడు విడతలుగా టెండర్లు నిర్వహించారు.

పారదర్శకంగా మొత్తం 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంది.

**ఈ ప్రక్రియలో మొత్తం 7 ప్రముఖ డైరీ సంస్థలు పాల్గొన్నాయి:**

1. *నందిని - 4 టెండర్లు*
2. *మదర్ డెయిరీ - 2 టెండర్లు*
3. *ఇందాపూర్ డెయిరీ - 2 టెండర్లు*
4. *సంగం డెయిరీ- 1 టెండరు*
5. *ప్రీమియర్ అగ్రి డెయిరీ - టెండరు దక్కలేదు*
6. *కొల్హాపూర్ డైరీ (గోకుల్) - టెండరు దక్కలేదు*
7. *గోవింద్ మిల్క్ - టెండరు దక్కలేదు*

**ఆరోపణలు - వాస్తవాలు**

**ఆరోపణ: నందిని డెయిరీని తప్పించారు**

**వాస్తవం:** 2024 నుంచి నందిని డెయిరీని తప్పించారనే ప్రచారంలో వాస్తవం లేదు. మొత్తం ఏడు టెండర్లలో నాలుగింటిని నందినీ డెయిరీ దక్కించుకుంది.

11-2024 బోర్డు =es.No.16 - 10 లక్షలు కేజీలు - 495 రూ

01-2025 బోర్డు =es.No.182 - 20 లక్షలు కేజీలు - 513 రూ

05-2025 బోర్డు =es.No.292 - 10 లక్షలు కేజీలు - 600 రూ

10-2025 బోర్డు =es.No.484 - 20 లక్షల కేజీలు - 716.92 రూ (దీనిలో 10 లక్షల కేజీల నెయ్యి మాత్రమే సరఫరా చేయగలమని తెలియచేసింది)

మొత్తంగా 40 లక్షల కిలోల నెయ్యి సరఫరాకు నందిని డెయిరీ (కేఎంఎఫ్) టెండర్లను దక్కించుకుని ప్రస్తుతం అవసరమైన నెయ్యిలో 62% సరఫరా చేస్తోంది. గతంలో 2019-24 మధ్య నందినీ డెయిరీకి ఎటువంటి టెండర్లు ఇవ్వలేదు.

**ఆరోపణ: ఇందాపూర్ డెయిరీకి మాత్రమే టెండర్ ఇచ్చారు**

**వాస్తవం:** కేవలం ఇందాపూర్ డెయిరీకే టెండర్లు ఇచ్చారనేది అవాస్తవం. ఏడు టెండర్లలో ఈ సంస్థ కేవలం రెండు టెండర్లను

12- 2025 బోర్డు = es.No. 590- 6.5 లక్షలు కేజీలు - రూ.658

12- 2025 బోర్డు = es.No.605 - 3.5 లక్షలు కేజీలు - రూ.657

మాత్రమే దక్కించుకుని మొత్తంగా 10 లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ముందుకు వచ్చింది.

**ఆరోపణ: ఇతర డెయిరీ సంస్థలకు అవకాశం ఇవ్వలేదు**

**వాస్తవం:** టెండర్లలో పైన పేర్కొన్న ఏడు డెయిరీలు పాల్గొన్నాయి. వీటిలో నాణ్యతా ప్రమాణాల ప్రకారం అర్హత సాధించిన నందిని, మదర్ డెయిరీ, సంగం మరియు ఇందాపూర్ డెయిరీలకు ఆర్డర్లు కేటాయించారు.

**ఆరోపణ: రేట్లు పెంచి ఆర్డర్ ఇచ్చారు**

**వాస్తవం:** 2016లో ఆవు పాల ధర రూ.17 నుంచి రూ.20 మధ్య ఉన్నప్పుడు ఆవు నెయ్యి ధర రూ.278గా ఉండేది. ప్రస్తుతం ఆవు పాల ధర రూ.42కు (సుమారు 147% పెరిగింది) చేరడంతో, ఆవు నెయ్యి మార్కెట్ ధరలు కూడా దానికి అనుగుణంగా ఇప్పుడు రూ.658 (సుమారు 137% పెరిగింది) కు పెరిగాయి. ఇతర డెయిరీ సంస్థలు కూడా ఇంచుమించు ఎక్కువ ధరలను కోట్ చేయడం గమనార్హం.

**ఆరోపణ: కమీషన్ల కోసం రేటు పెంచారు?**

వాస్తవం: సగటు NCDFI ఆవు వెన్న ధర, దేశవ్యాప్త ఆవు నెయ్యి హోల్‌సేల్ మార్కెట్ (NCDFI & IDA) పరిస్థితులను పరిశీలించి చీఫ్‌ణదీ నిపుణులు సూచించే ధరలను పరిగణనలోకి తీసుకుంటారు.

**ఆరోపణ: పరిధి మీరి కట్టబెట్టారు.**

**వాస్తవం:** పెరిగిన ధరల వల్ల నందిని డెయిరీ అవసరమైన (బోర్డు =es.No.484) 20 లక్షల కిలోల నెయ్యిని సరఫరా చేయలేమని, కేవలం 10 లక్షల కిలోలను మాత్రమే సరఫరా చేయగలమని తెలియజేయటంతో సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండటానికి రవాణా పరిధిని దాటి L2గా నిలిచిన జాతీయ స్థాయి డెయిరీలకు అవకాశం ఇచ్చారు.

**ఆరోపణ: 2019-24 మధ్య ఇందాపూర్ డెయిరీ టెండర్లలో పాల్గొనలేదు.**

**వాస్తవం:** 2019-24 మధ్య ఇందాపూర్ డెయిరీ ఆరుసార్లు టెండర్లలో పాల్గొంది.

టెండరు దక్కించుకున్న అన్ని డెయిరీ కంపెనీలు FSSAI & NDDB నిబంధనల ప్రకారం అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడంతో పాటు నెయ్యి ధర కూడా NDDB నిపుణులు సూచించిన ప్రకారం అత్యంత పారదర్శకంగా టెండరు కేటాయింపులు జరిగాయి.

టీటీడీ బోర్డు ఎల్లవేళలా శ్రీవారి ప్రసాదాల నాణ్యతను, పవిత్రతను కాపాడటానికి కట్టుబడి ఉంది.

## గురుకులాల టీజీటీలకు పీజీటీలుగా ప్రమోషన్లు

### - మంత్రి స్వామికి ఉపాధ్యాయుల కృతజ్ఞతలు



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని అంబేద్కర్ గురుకులా ల్లో పనిచేస్తున్న 250 మంది టీజీటీలకు పీజీటీలుగా ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించింది. ఈ సందర్భంగా ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు మంగళవారం విశాఖలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామిని కలిసి కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి కట్టుబడి ఉంది. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విద్యార్థుల సంక్షేమంతో పాటు ఉపాధ్యాయు ల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని అంబేద్కర్ గురుకులాల్లో విద్యార్థులు ఐఐటీ, నీట్‌లో సీట్లు సాధించేలా వారిని తీర్చిదిద్దాలి. అమ్మ నాన్నల ప్రేమకు దూరంగా ఉంటూ హాస్టళ్లలో ఉండి చదు కుంటున్న విద్యార్థులను ఉపాధ్యాయులు సొంత పిల్లల్లా చూసుకో వాలని సూచించారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ముఖ్య మంత్రి లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు, పేద పిల్లలను ప్రయోజకులుగా తీర్చిద్దాలని పేర్కొన్నారు.

## క్షమించరాని అపరాధం

### - కల్తీ నెయ్యి సరఫరా చేసి మహా పాపానికి ఒడిగట్టిన వారిని చట్టప్రకారం శిక్షించాలి
### - ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థ శ్రీపాద లేఖ



అమరావతి (చైతన్యరథం) తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థ శ్రీపాద స్పందించారు. తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వినియోగంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా క్షమించరాని నేరం చేశారన్నారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి మహా పాపానికి ఒడిగట్టిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే లడ్డూ ప్రసాదంలో గతంలో కల్తీ పదార్థాలు ఉపయోగించారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని సుభుదేంద్ర స్వామి చెప్పుకొచ్చారు. కోట్లాదిమంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే ప్రసాదాన్ని అపవిత్రం చేయడం క్షమించరాని అపరాధమని హెచ్చరించారు. మహా నైవేద్యాన్ని అపవిత్రం చేయడం అత్యంత పాపభూయిష్టమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కేంద్రంగా ఉన్న మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతిగా ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ధర్మో రక్షతి రక్షిత: అనే సూక్తిని గుర్తు చేస్తూ... ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. నిష్పాక్షిక విచారణ జరిపి కోట్లాది మంది హిందువుల మనోభావాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీవారి లడ్డూలో కల్తీకి పాల్పడిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన హిందూ ధర్మ విలువలను పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలోని అపురూపమైన పర్యాటక ప్రాంతాలను, గ్రామీణ సంస్కృతిని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న ప్రచారం అద్భుత ఫలితాలను సాధించింది. కేవలం వాణిజ్య ప్రకటనలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా క్షేత్రస్థాయి అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.



# పర్యాటక సోయగం



- 'అజ్ఞాత అద్భుతాల' ఆవిష్కరణకు పర్యాటక శాఖ వినూత్న ప్రయోగం
- ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి
- 'వాలంటీర్ యాత్ర సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం
- తద్వారా 9 మిలియన్లకు పైగా వ్యూస్, వెయ్యికి పైగా బుకింగ్ ఎంక్వైరీలు
- తక్కువ ఖర్చుతో ఏపీ పర్యాటకానికి జాతీయ స్థాయిలో భారీ గుర్తింపు
- అత్యధిక ప్రభావం చూపే సరికొత్త ప్రచార నమూనాకు శ్రీకారం

**అమరావతి (చైతన్యరథం)**

రెండు దశల్లో సాగిన పర్యాటక ప్రయాణం సత్ఫలితాలనిచ్చింది. ఢిల్లీ, రాజస్థాన్, అసోం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 11 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మొదటి దశలో 2025 డిసెంబరు 13 నుంచి 20వ తేదీ వరకు వారం పాటు విశాఖపట్నం, అరకులోయ, లంబసింగి ప్రాంతాల్లో పర్యటించారు. వీరి ద్వారా సుమారు 80-100 అత్యుత్తమ నాణ్యత కలిగిన వీడియోలు, డ్రోన్ షాట్లు, సినిమాటిక్ ట్రావెల్ ఫిల్మ్‌లతో రూపొందిన 80-100 కంటెంట్ వీడియోలు సుమారు 40 లక్షల మందికి పైగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. వీరికి సోషల్ మీడియాలో 3 నుంచి 6 లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో రాష్ట్ర పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.

2026 జనవరి 13-17 వరకు కోనసీమ సంక్రాంతి సంబరాలు, సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటిచెప్పేలా కోనసీమలో రెండో దశ పర్యటన సాగింది. అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా వంటి నగరాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు భోగి మంటలు, ప్రభల తీర్థం, స్థానిక ఆచారాలను స్వయంగా అనుభవించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆత్రేయపురం, అంతర్వేది, రాజమహేంద్రవరం వంటి ప్రాంతాల అందాలను వీరు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ దశలో కేవలం 30 రీల్స్ ద్వారానే 5 మిలియన్ల వ్యూస్ లభించాయి. ప్రధానంగా కోనసీమ ప్రభల తీర్థాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో వీరి కృషి అభినందనీయం.

**ఆర్థికంగా ఊతమిస్తున్న కొత్త నమూనా**

సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆలోచనలతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ అధికారులు సంప్రదాయ భారీ ప్రకటనల ఖర్చు లేకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా చేపట్టిన ఈ ప్రచారం వల్ల గత నెలలోనే వెయ్యికి పైగా బుకింగ్ ఎంక్వైరీలు సాధించారు. వీటిని వెంటనే రాష్ట్రంలోని రిజిస్టర్డ్ టూర్ ఆపరేటర్లకు బదిలీ చేయడం ద్వారా స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు, స్థానిక కళాకారులకు నేరుగా ఉపాధి లభించింది. తద్వారా పర్యాటక శాఖ అత్యంత నాణ్యమైన కంటెంట్ బ్యాంక్‌ను రూపొందించుకోవడమే కాక స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలిచింది.



అజయ్‌జైన్, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి



ఆమ్రపాలి మేనేజింగ్ డైరెక్టర్

**భవిష్యత్ ప్రణాళిక:**

ఈ ప్రయోగం విజయవంతం కావడంతో... రాష్ట్రవ్యాప్తంగా 'ఆర్ట్ విలేజ్‌ల' (కళా గ్రామాలు) అభివృద్ధికి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణకు పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు విశాఖ సర్క్యూట్‌లో 80, కోనసీమ సర్క్యూట్‌లో 30 మొత్తంగా 11 వీడియోలు రూపొందించగా 9 మిలియన్లకు పైగా ప్రజలు వీటిని వీక్షించడం విశేషం. ఈ క్రమంలో వచ్చిన రెస్పాన్స్‌ను చూసి రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత ప్రదేశాలను ఈ తరహాలోనే ప్రమోట్ చేయనున్నారు. ఈ పర్యాటక విశేషాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో వీక్షించవచ్చని పర్యాటక శాఖ అధికారులు చెప్పారు.

**గ్రామీణ ప్రాంతాలను విశిష్ట పర్యాటక కేంద్రాలుగా మారుస్తాం**



ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రదేశాలకే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒక విశిష్ట పర్యాటక కేంద్రంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం... పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి పర్యవేక్షణలో 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న డిజిటల్ క్యాంపెయిన్ అనూహ్య ఫలితాలను సాధించింది.

**కందుల దుర్గేష్**
రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి











# సిలికానాంధ్ర 25 ఏళ్ల ప్రస్థానం

## కాలిఫోర్నియాలో ఆగస్టు 8న సిల్వర్ జూబ్లీ వేడుకలు

కాలిఫోర్నియా: సిలికానాంధ్ర జగమంత కుటుంబం 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుం టున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనుంది. అమెరికాలోని కాలిఫోర్నియా, ఓక్ ల్యాండ్‌లో ఆగస్టు 8 శని వారం ఈ కార్యక్రమం జరపనున్నారు. గత




25 ఏళ్లుగా తెలుగు సంస్కృతి, భాషా పరిరక్షణకు కట్టుబడి ఉన్న ఈ సంస్థ, ప్రవాస తెలుగువారిని తమ మూలాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ మైలురాయిని పురస్క రించుకుని భారతీయ, తెలుగు సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.

**సంగీతామృత వర్షిణి**

కర్ణాటక సంగీత విద్వాంసుల కోసం పంచరత్న మాలిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. అన్నమయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగరాజు, మంగళంపల్లి బాలమురళీకృష్ణ వంటి ఐదుగురు దిగ్గజ వాగ్గేయకారుల కీర్తనలను ఈ విభాగంలో ఆలపిస్తారు.

**లయామృత వర్షిణి**

మృదంగ విద్వాంసుల కలయికతో సుమారు 300 మంది కళాకారులతో సింఫనీ ఆఫ్ పర్కషన్ నిర్వహించనున్నారు. 'పద్మశ్రీ' ఎల్లా వెంకటేశ్వరరావు నేతృత్వంలో దేవవాద్యమైన మృదంగం ఘోషను ఈ కచేరీలో ఆస్వాదించవచ్చు.

**కూచిపూడి నృత్యామృత వర్షిణి**

సిలికాన్ ఆంధ్ర వైజయంతి మహాబృంద నాట్యం పేరుతో వందలాది మంది కూచిపూడి కళాకారులు పాల్గొనే భారీ ప్రదర్శనను ఈ వేడుకల్లో భాగంగా ప్రదర్శించనున్నారు.

**లలిత గీతామృత వర్షిణి**

పాలగుమ్మి, బాలాంత్రపు వంటి ప్రముఖ రచయితల గీతాలను సుమారు 300 మంది గాయకులు రామాచారి నేతృత్వంలో ఆలపించి ప్రేక్షకులను అలరించనున్నారు.

**శతక శంఖారావం**

వేమన, సుమతీ శతకాలలోని 18 పద్యాలను 1,800 మంది ప్రతినిధులతో సామూహికంగా పఠనం చేయించడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించేందుకు సిలికానాంధ్ర సిద్ధమైంది.

**జానపద జాతర**

తెలుగు గ్రామీణ సంస్కృతికి అద్దంపట్టేలా డప్పు, లంబాడి, పులివేషాలు, కొమ్ముకోయ, గొండు, గుస్సాడీ వంటి వైవిధ్యమైన జానపద కళారూపాలను ఈ జాతరలో ప్రదర్శించనున్నారు.


**వందే భారతం**

భారతదేశ విశిష్టతను, ప్రాచీన వైభవాన్ని చాటిచెప్పేలా సెమీ క్లాసికల్, ఆధునిక నృత్య సమ్మేళనాన్ని ఈ విభాగంలో చూడవచ్చు.

## మార్చి 8న మహిళా దినోత్సవ వేడుకలు

### వాంటిర్నాలో 'తాయ్' భారీ ఏర్పాట్లు

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాలోని తెలుగు సంఘం 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా ఇంక్', 'తెలుగు లేడీస్ క్లబ్' సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మార్చి 8వ తేదీన మెల్‌బోర్న్‌లోని వాంటిర్నాలో ఈ వేడుకలు జరగనున్నాయి.




మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో వినోదానికి పెద్ద పీట వేశారు. లైవ్ మ్యూజిక్, డీజే, డాన్స్, ఆసక్తికరమైన ఆటలతో పాటు మరెన్నో సర్ప్రైజ్ ఈవెంట్స్ ఉంటాయి.

భోజన వసతి: ప్రవేశ రుసుములోనే రుచికరమైన డిన్నర్, డ్రింక్స్ కూడా కలిపి ఉంటాయి.

వేదిక, సమయం:

తేదీ: మార్చి 8, 2026 (ఆదివారం)

సమయం: సాయంత్రం 6 గంటలకు ప్రారంభం.

వేదిక: 'తావా-ది ఇండియన్ గ్రిడిల్ రెస్టారెంట్, 137 మౌంటైన్ హైవే, వాంటిర్నా (VIC 3152).

ప్రవేశ రుసుము, రిజిస్ట్రేషన్:

ఈ వేడుకలో పాల్గొనాలనుకునే వారు ఒక్కొక్కరికి $30 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఆసక్తి గల వారు సాహిత్య (Sahitya) పేరిట ఉన్న 0470298522 నంబర్‌కు PayID ద్వారా నగదు చెల్లించి సీటు రిజర్వ్ చేసుకోవచ్చు. ఆస్ట్రేలియాలో ఉన్న తెలుగు మహిళలందరూ ఈ వేడుకలో పాల్గొని ఒక ఆహ్లాదకరమైన సాయంత్రం గడపాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## టెన్నిస్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

### శాన్ ఆంటోనియో తెలుగు సంఘం ఆధ్వర్యంలో మార్చి 14, 15 తేదీల్లో నార్త్‌సైడ్ టెన్నిస్ కోర్టులో




తాసా: శాన్ అంటోనియోతెలుగు సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో వార్షిక టెన్నిస్ ఓపెన్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధమైంది. ఈ క్రీడా పోటీలను మార్చి 14, 15 తేదీల్లో (శని, ఆదివారాలు) నిర్వహించనున్నారు. స్థానిక నార్త్‌సైడ్ టెన్నిస్ కోర్ట్ ఈ పోటీలకు వేదిక కానుంది. టెన్నిస్ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయడానికి, కమ్యూనిటీలో క్రీడా స్ఫూర్తి నింపడానికి ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.

**పోటీల ఫార్మాట్, రిజిస్ట్రేషన్ వివరాలు:**


ఈ టోర్నమెంట్‌ను కేవలం డబుల్స్ విభాగంలోనే నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్లను నమోదు చేసుకోవడానికి $20 రిజిస్ట్రేషన్ ఫీజుగా నిర్ణయించారు. జట్ల నమోదుకు చివరి తేదీ మార్చి 10, 2026గా నిర్వాహకులు ప్రకటించారు. ఫీజు చెల్లింపుల కోసం paytotasa@gmail.com Å£" CÉyñ¢ (Zelle) చేయవలసి ఉంటుంది. టోర్నమెంట్ షెడ్యూల్, పూర్తి ఫార్మాట్ వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తారు.

**సంప్రదించాల్సి వారు:**

ఈ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను 'తాసా ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా సందేహాలున్నా లేదా ఇతర సమాచారం కావాలన్నా వెంకట్: (508) 615-1555, అనిల్ సంఘుభట్ల: (515) 991-9535లను సంప్రదించాలి. ఆసక్తి గల వారు వెంటనే https://bit.ly/tasatennis26reg లింక్ ద్వారా లేదా పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఆత్మీయ యూఎస్ఏ ఆధ్వర్యంలో ...

# వలస చట్టాలపై అవగాహన




యూఎస్ఏ: అమెరికాలోని భారతీయుల సామాజిక సంస్థ ఫిబ్రవరి 'ఆత్మీయ' తమ కమ్యూనిటీ సభ్యుల కోసం ఇమ్మిగ్రేషన్ అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. దీర్ఘ వీకెండ్‌తో పాటు మహా శివరాత్రి సందర్భంగా జరిగినప్పటికీ సుమారు 150 మంది సభ్యులు పాల్గొనడం విశేషం. తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డెలావేర్ వ్యాలీ టీఏడీడీవీ ప్రతినిధులు సైతం ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. ముఖ్యంగా గ్రాండ్ స్పాన్సర్ శ్రీధర్&సుధ అప్పసాని, హరినాథ్, రాధిక బుంగటావుల, వెంకట్, సుజనా శాఖమూరి, భువన్, కామేశ్వరి పక్కేర్కర్ల అందించిన ఆర్థిక సహకారం ఈ కార్యక్రమానికి వెన్నెముకలా నిలిచింది. సంబరాల నిర్వహణలో వాలంటీర్ల కృషి వెలకట్టలేనిది. ఆడియో, లైటింగ్ బాధ్యతలు చేపట్టిన రమణ రాకోతు, సురేంద్ర కోరిటల మొదలుకొని వేదిక సమన్వయంలో కీలక




పాత్ర పోషించిన రవి ఇంద్రకంటి, వెంకట్ నాగరాజన్ వరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేశారు. తాజా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు, డాక్యుమెంటేషన్ జాగ్రత్తలు, FE (Request for Evidence) సందర్భాల్లో తీసుకోవాల్సిన చర్యలు వంటి విషయాలపై స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు. సమావేశాన్ని ఆత్మీయ యుఎస్ఏ బోర్డు సభ్యుడు ఓం ప్రకాష్ నక్కా సమర్థంగా నిర్వహించారు. సభ్యుల ప్రశ్నలను సమన్వయం చేస్తూ చర్చను సజావుగా ముందుకు నడిపించారు. ఈ సమావేశం ద్వారా సభ్యులకు ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలపై స్పష్టత పెరిగిందని, అనేక సందేహాలు నివృత్తి అయ్యాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. కమ్యూనిటీ ప్రయోజనార్థం ఇలాంటి సమాచార ప్రధాన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆత్మీయ యూఎస్ఏ ప్రతినిధులు తెలిపారు.

ఆత్మీయ యూఎస్ఏ చేపట్టిన ఈ కార్యక్రమం అమెరికాలోని భారతీయులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. కమ్యూనిటీ అభివృద్ధి, సభ్యుల శ్రేయస్సు కోసం ఆత్మీయ యూఎస్ఏ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు చెప్పారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదగా రాయనపాడు రైల్వే స్టేషన్ ప్రారంభం

**●రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం, పురోగాభివృద్ధిపై డి.ఆర్.ఎంతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం**



విజయవాడ (చైతన్యరథం): అమృత భారత స్టేషన్ పథకం కింద ఆధునీకరణ పనులు పూర్తి చేసుకున్న రాయనపాడు రైల్వే స్టేషన్ త్వరలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదు ప్రారంభం అవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కొండప్లలి రైల్వే స్టేషన్ నందు రెండు ప్లాట్ పామ్స్ విస్తరణతో పాటు, మౌలిక సదుపాయలు, ఆధునీకరణ పనుల నిమిత్తమై సూమారు రూ.10 కోట్లు నిధులు మంజూరు కాగా, పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు.ఇక కొండపల్లి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ కింద అప్లై చేసి సెకండ్ ఫేస్ ఆఫ్ అమృత్ భారత్ 2.0 కింద కూడా దీన్ని తీసుకురాబోతున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం, పురోగాభివృద్ధికి సంబంధించి డి.ఆర్.ఎమ్ కార్యాలయంలో మంగళవారం డి.ఆర్.ఎం మోహిత్ సోనాకియా తో పాటు ఇతర రైల్వే అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్, డి.ఆర్.ఎమ్ మోహిత్ సోనాకియా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చక్కటి అవకాశాలు కల్పించిందని తెలిపారు. అత్యధిక వేగంతో నడిచే బుల్లెట్ ట్రైన్స్, ఫాస్ట్ ట్రైన్స్ ప్రాజెక్టులు పుణే--హైదరాబాద్, హైదరాబాద్--చెన్నై, హైదరాబాద్--బెంగళూరు, బెంగళూరు--చెన్నై మార్గాల్లో ప్రతిపాదించబడటం ద్వారాదక్షిణ భారత రవాణా వ్యవస్థకు పూర్తిగా కొత్త దిశ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ లో రైల్వే శాఖకి సంబంధించి రాష్ట్రానికి కీలక ప్రాజెక్టులు సాధ్యపడటానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఎంతో వుందన్నారు. ఢిల్లీలో సీఎం చంద్రబాబు 15 సార్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కలిసి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన రైల్వే జోన్, అమరావతి రైల్వే స్టేషన్, కొత్త రైల్వే లైన్లపై నిరంతరం వినతులు చేయడం వల్లే ఈ బడ్జెట్‌లో ఇన్ని అవకాశాలు వచ్చాయని తెలిపారు. ఈసందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డీఆర్ఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నగరంలో ఉన్న రైల్వే సంబంధిత సమస్యలపై విస్తృతంగా చర్చించటంతో పాటు, ముఖ్యంగా రాబోయే ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలు, విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, రైల్వే లైన్ కింద వున్న డ్రైనేజ్ సమస్యల పరిష్కారంపై రైల్వే అధికారులకు తగు సలహాలు సచనలు అందించటం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ అంశం పార్లమెంట్‌లో తాము ప్రస్తావించగానే రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తక్షణం ప్రాసెస్ చేశారన్నారు. నీతి ఆయోగ్ నుంచి కూడా పాస్ అయిందన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ అభివృద్ధి కోసం రూ.834 కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. త్వరలోనే విజయవాడ –బెంగళూరు వందే భారత్ స్లీపర్ కోచ్ కూడా రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విజయవాడ రైల్వే పనులు వేగవంతంగా చేపట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డి.ఈ.ఎన్ సూర్య ప్రకాష్, డి.ఈ.ఎన్ బెజవాడ ఉపాధ్యాయ, గతిశక్తి అధికారి రమణ, ఆర్.ఎల్.డి.ఎ అధికారి కె.శ్రీనివాసరావు, మైలవరం నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల), టిడిపి సీనియర్ నాయకులు జి. గోపాలకృష్ణ, కొండపల్లి బిజెపి ప్రెసిడెంట్ తమ్మినేని మాధురిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. ప్రతి మంగళవారం గన్నవరం పార్టీ కార్యాలయం నందు నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గన్నవరంలోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఆయన, తక్షణమే పరిష్కరించగలిగే అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలకు చెందిన మొత్తం 32 మంది లబ్ధిదారులకు రూ.21,69,288 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సాయాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయానిది ఒక వరమని పేర్కొన్నారు.

**వసతి గృహాల పరిశీలన**

నియోజకవర్గంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్ల పనితీరుపై ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా విద్యార్థుల వసతులను స్వయంగా పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గన్నవరం దావాజీ గూడెం వసతి గృహాలను సందర్శించిన ఆయన, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. భోజనం నాణ్యత ఎలా ఉంది? చదువు ఎలా సాగుతోంది? ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? అని ఆరా తీశారు. ఆకస్మిక తనిఖీ అనంతరం, గన్నవరం నియోజకవర్గంలోని 13 హాస్టళ్ల వార్డెన్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

# గర్భస్రావాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలి : రాయపాటి శైలజ



బుట్టాయగూడెం (చైతన్యరథం): మన్యం గ్రామాల్లో గర్భస్రావాలను అరికట్టేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ సూచించారు.

మంగళవారం కేఆర్ పురం ఐటీడీఏ వద్ద వైద్య, ఐసీడీఎస్ శాఖల అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భస్రావాలు 10.2 శాతం నమోదుతో ఏలూరు జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉండడంతో సిబ్బందిపై మండిపడ్డారు. ఈ పరిస్థితికి కారణాలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం నందాపురం పీహెచ్సీని తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. రాయపాటి శైలజ వెంట ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులు, శాప్ డైరెక్టర్ జగదీశ్వరి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, ఎస్టీ కమిషన్ రాష్ట్ర మెంబర్ లక్ష్మి, ఇన్చార్జి డిప్యూటీ డీఎంహెచ్వో సురేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని



దెందులూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని పరిశీలించారు. సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ సమస్యలపై ప్రజలు పెద్దఎత్తున అర్జీలు ఇస్తున్నారని, స్థలం కేటాయింపు, ఇళ్ల నిర్మాణం కోసం ప్రజలు వినతులు ఇవ్వడం జరుగుతుందని వీలైన త్వరలోనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హజ్ హౌస్ విశ్వాసానికి ప్రతీక

**●అమరావతిలో పది ఎకరాల్లో నిర్మించండి**

**●కడపలో హజ్ హౌస్‌ను మైనారిటీల కాంపిటేటివ్ శి.క్షణకు ఉపయోగించండి**

**●అసెంబ్లీలో మైనారిటీల గళం వినిపించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోన్న గుంటూరు తూర్పు శాసనసభ్యులు, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అసెంబ్లీ వేదికగా హజ్ యాత్రికుల భద్రత, సౌకర్యాలపై గళం వినిపించారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. తమ జీవిత కాలంలో హజ్ యాత్రకు ఒక్కసారైనా వెళ్లాలనే సంకల్పం మైనారిటీలదని చెప్పారు. హజ్ యాత్రకు వెళ్లే వారి ఆశలకు మద్దతుగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కొక్కరి లక్ష రూపాయలు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన 544 మందికి ఒక్కొక్కరి లక్ష రూపాయలు మంజూరు చేయడం మంచి విషయమని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హజ్ హౌస్ నిర్మించిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. 2014 రూ.13 కోట్లతో 52 అడుగుల విస్తీర్ణంలో కడపలో హజ్ హౌస్ నిర్మించారని, అయితే గత వైసీపీ ప్రభుత్వం కరోనా సమయంలో ఆ భవనాన్ని ఉపయోగించుకుందని తెలిపారు. అనంతరం భవనాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసిందని వివరించారు. ఈ క్రమంలో మైనారిటీ విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షల కోసం కడపలో హజ్ హౌస్ ఉపయోగించాలని కోరారు. అమరావతి రాజధాని ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని, దీని కోసం పది ఎకరాల స్థలం కేటాయించాలని విన్నవించారు. దీంతోపాటు ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. 2024 ముందు హజ్ యాత్రకు వెళ్లిన వారికి అప్పటి వైసీపీ ప్రభుత్వం కనీసం సబ్సిడీ కూడా ఇవ్వలేదని, ఒక్కొక్కరికి రూ.60 వేలు అందించాల్సి ఉందని తెలిపారు. వెంటనే ఈ నిధులు కూడా విడుదలయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

# విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

**● ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి**



భీమిలి (చైతన్యరథం): : ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తూ బడ్జెట్లో కేటాయింపులు చేసిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమిలి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు మంగళవారం మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అత్యుత్తమ సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికలు రూపకల్పన చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చేలా ఉన్నత స్థానాలకు చేరాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఆరోగ్యానికి, ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

## నగరాభివృ ముస్లింల పాత్ర మరువలేనిది

**●ముస్లిం పేద మహిళలను ఆదుకునేందుకు సహకారం అందిస్తాను**

**●రంజాన్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి**

**●400 మంది పేదలకు రూ.2,500 విలువ గల రేషన్ కిట్స్ పంపిణీ**




విజయవాడ (చైతన్యరథం): రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం పంజా సెంటర్ వద్ద గల షా జహర్ ముసాఫిర్ ఖానాలో పేద ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఫతావుల్లా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 400 మంది ముస్లిం పేదలకు రూ. 2,500 విలువ గల రేషన్ కిట్స్ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సోసైటీ చేస్తున్న సేవలను కొనియాడారు. మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీకి తన పూర్తి సహకారం వుంటుందని, ఇటువంటి సోసైటీలు దేశ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. రంజాన్ మాసం బుధవారం నుంచి ప్రారంభం కానున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరలంతా రంజాన్ మాసంలో దేశ అభివృద్ధి కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్ధనలు చేయాలని ఆకాంక్షించారు. ఆటోమొబైల్ రంగంలో ముస్లిం సోదరుల పాత్ర ఎంతో వుందని, నగరాభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా వుంటుందని స్పష్టం చేశారు. అలాగే ముస్లిం పేద మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా తోడ్పాటు అందించాలని మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీ నిర్వాహకులకు ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. గత ఏడాది కాలం నుంచి మహిళలకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సహాయ సహకారాలు అందిస్తానని సోసైటీ నిర్వాహకులకు తెలిపారు. ముస్లిం సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ మజీద్ ఇమామ్ మౌలానా అబూ హోరేరా మదని, తెలుగు ప్రసంగికులు మౌలానా రబ్బాని, హనీఫ్ లతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## వీరపనేనిగూడెం గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు

**●ప్రవేశ దరఖాస్తులకు రేపు ఆఖరు తేదీ**

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం వీరపనేనిగూడెంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుండి ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు ప్రకటన విడుదలైందని డీసీఓ మురళి కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ గిరి కుమారి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 19వ తేదీ వరకు http://apbrgcet.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం రూ.100 ప్రవేశ రుసుము నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ ప్రవేశాలు రిజర్వేషన్ల ప్రాతిపదికన జరుగుతాయని, ఇందులో ఎస్సీ కేటగిరీకి 75 శాతం (ఎస్సీ-15%, ఎస్సీ-2 32.5%, ఎస్సీ-3 37.5%), ఎస్టీలకు 6 శాతం, బిసిలకు 5 శాతం, బిసి-సిలకు 11 శాతం, మరియు ఓసిలకు 3 శాతం సీట్లు కేటాయిస్తారని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే వసంత



విజయవాడ (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు నాణ్యమైన వైద్య సేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు తాజాగా 12 మందికి మొత్తం రూ.23,07,467లు మంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.13 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయాన్ని పేదలకు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు నిదర్శనం సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే గళ్ళా



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.24.00 లక్షల విలువైన చెక్కులను నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇది పేదల పాలిట ఒక భరోసా అని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఒక్క సంవత్సరంలోనే రూ.400 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించి వేలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆమె గుర్తుచేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6.29 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించామని, నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయటానికి తాము సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

## యూరియా సరఫరాపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సమీక్ష



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ శాఖ అధికారులతో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) యూరియా నిల్వలు, పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య రైతులకు యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాలకు తక్షణమే యూరియా పంపిణీ చేయాలని సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ఎక్కడైనా కొరత తలెత్తితే వెంటనే సమాచారం అందించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చరిష్మాతోనే బిల్ గేట్స్ రాక...

### రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు : గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు దశాబ్దాలకుపైగా అపూర్వ సేవలు అందిస్తున్న నారా చంద్రబాబు నాయుడు చరిష్మా, దూరదృష్టి నాయకత్వం ఏమాత్రం తగ్గలేదని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, దాతృత్వవేత్త బిల్ గేట్స్ 30 ఏళ్ల తరువాత ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించడం వెనుక ప్రధాన కారణం చంద్రబాబు విజన్, పరిపాలనా నైపుణ్యం మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆయనకు ఉన్న విశ్వసనీయతేనని అన్నారు. గేట్స్ వంటి ప్రపంచ స్థాయి వ్యక్తి రాష్ట్రాన్ని సందర్శించడం ప్రతి ఆంధ్రప్రదేశ్ వాసికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించిందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సామర్థ్యాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పే అవకాశంగా మారిందని గద్దె అనురాధ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న సాంకేతిక, వ్యవసాయ, ఆరోగ్య, విద్యా రంగ సంస్కరణలు అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్ విద్య, ఆరోగ్యం, వ్యవసాయం రంగాల్లో చేస్తున్న సేవలు ప్రపంచానికి ఆదర్శమని, అలాంటి సంస్థలతో భాగస్వామ్యం రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. రైతుల ఆదాయ వృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఈ సహకారం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసిన మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు

**●తెలుగుయువత, ఐటీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం**




గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో 20 నెలల కాలంలో రూ.2,986 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసినందుకు గన్నవరం నియోజకవర్గ తెలుగుయువత టీఎన్ఎస్ఎఫ్, ఐటీడీపీ ఆధ్వర్యంలో "కూటమి సర్కార్ ఇది స్టూడెంట్ సర్కార్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల, తేలప్రోలులోని ఉషారామ కాలేజీల ప్రాంగణం వద్ద నిర్వహించారు. విద్యార్థులు, యువత నాయకులు మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఈ పథకం ద్వారా లాభం చేకూరుతోందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో బకాయిల కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు చల్లగుళ్ల సందీప్, కొసరాజు సాయిరాం, తాటిపాముల నాగయ్య, వంగ అయ్యప్ప రెడ్డి, చరణ్, ఐటిడిపి సభ్యులు ముక్కపాటి చైతన్య, రాజేష్, మోహన్, వెంకన్న, టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు గోగం వెంకట్రామ్, కలపర్తి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మనం ఒక అడుగు ముందుకు వేస్తే సమాజం మన వెనుక నడుస్తుంది

**●త్వరలో నూరే మదానీ మసీదు ద్వారా స్కిల్ డెవలప్మెంట్ తిరిగి ప్రారంభిస్తాం**

**●మసీదులు దర్గాల ద్వారా వచ్చే ఆదాయం పేదవారికి ఉపయోగపడాలి**

**●ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): ఇటీవల కాలంలో నియమించిన షాది మంజిల్ కమిటీతో పాటు నెల్లూరు నగరంలోని ప్రసిద్ధ మసీదులైన అబ్బాస్ అలీ ఖాన్, జామియా, నూరే మదాని లకు నూతన కమిటీలు నియమించి కమిటీ సభ్యులతో మంగళవారం ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సంస్థలు పేదవారికి ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించే ముందుకెళు _న్నామని తెలిపారు. గతంలో తన మేయర్‌గా, నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ఆడవారి కోసం డెవలప్మెంట్ ఏర్పాటు చేశామని గత వైసిపి ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని, దానిని తిరిగి నూరే మదాని మసీదు ద్వారా ప్రారంభిస్తామని తెలిపారు. దర్గాలు మసీదులో నుంచి వచ్చే ఆదాయ వనరులు ముస్లిం పేద బిడ్డల చదువులకు, ఆడబిడ్డల వివాహాలకు ఉపయోగించాలని అన్నారు. కసుమూరు దర్గా లో నిత్య అన్నదానం, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దదర్గాల్లో అన్నిటిలో నిత్య అన్నదానం ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఏ ఎస్ పేట దర్గా లో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం రెడీ అయిందని మంత్రి ఆనం షెడ్యూల్ తీసుకొని ప్రారంభిస్తామని తెలిపారు. బరాషహీద్ దర్గా, కోటమిట్ట షాదీ మసీదులో మరో రెండు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. సమాజ సేవలో మనం ఒక అడుగు ముందుకు వేస్తే సమాజం మన వెనుక నడుస్తుందని అన్నారు. లక్ష రూపాయల కిట్ ఇచ్చి 50 మంది పేద ఆడబిడ్డల వివాహాలు చేస్తామని షాది మంచిది కమిటీ ప్రమాణం చేసిందని అవి కూడా త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. అందరూ సమాజం కోసం ఏదో ఒకటి చేయాలనుకునే వాళ్లేనని మనం వారికి అవకాశం కల్పించాలని అన్నారు. సమావేశంలో మొయినుద్దీన్, కరిముల్లా, ఇంతియాజ్, రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026-27 బడ్జెట్ ప్రజల కలలకు ప్రతిరూపం

**●స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాకారం చేసే బలమైన ముందడుగు ఈ బడ్జెట్**

**●చంద్రబాబు ఆలోచనలు, దూరదృష్టితో అన్నివర్గాలకు సామాజిక, ఆర్థిక వృద్ధి**

**●కళ్లుండి చూడలేని కబోదుల్లా వైకాపా నాయకులు రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్నారు**

**●రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రసంగం**



చిలకలూరిపేట (చైతన్యరథం): 2026-27 రాష్ట్ర వార్షిక బడ్జెట్ రాష్ట్రాభివృద్ధికి దిక్సూచి అని, ప్రభుత్వానికి ఎన్నికష్టాలున్నా.. ప్రజా సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధి అనే కర్తవ్యాలను మరువని బడ్జెట్ అని, తాజా బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల కలలకు ప్రతిరూపంగా నిలవనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ప్రత్తిపాటి మంగళవారం మాట్లాడారు. "రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చే కీలక ఘట్టం తాజా బడ్జెట్‌తో ఆవిష్కృతం కానుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనకు ప్రతీకగా ఈ బడ్జెట్ నిలవనుంది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రానికి నమ్మకాన్ని అందించేలా కూటమిప్రభుత్వం తాజా బడ్జెట్‌ను తీర్చిదిద్దింది. ఇది దీర్ఘకాలిక వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా నిలవనుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పాలకుల కర్తవ్యాన్ని ప్రజల ముందుంచిన ముఖ్యమైన ప్రకటన అనే చెప్పాలి. రాష్ట్రచరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి అక్షరాలా 3,32,205 కోట్ల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచారు. ఇది కేవలం సంఖ్య మాత్రమేకాదు.. రాష్ట్ర పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన ఆర్థిక శిలాఫలకమనే చెప్పాలి. రూ.53,915 కోట్లకు మూలధన వ్యయం పెంచడమనేది రాష్ట్ర భవిష్యత్‌పై నమ్మకాన్ని పెంచనుంది. రెవెన్యూ లోటు తగ్గింపు ఆర్థిక క్రమశిక్షణకు, దీర్ఘకాలిక స్థిరత్వానికి రక్షణగా నిలవనుంది.

**వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్ల కేటాయింపు**

వ్యవసాయంలో ఏఐ వినియోగం, ఇతర సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై ప్రపంచ పారిశ్రామిక దిగ్గజం బిల్ గేట్స్ ప్రశంసలు దక్కడం నిజంగా అభినందనీయం. రైతు శ్వాసే రాష్ట్రానికి శక్తి. రైతు చెమటతోనే నేల పండుతుంది. రైతు చిరునవ్వుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్లు కేటాయించడం ద్వారా ఈ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచింది. పోలవరం నిర్మాణానికి రూ.6,150కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తిచేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతోంది. అన్నదాతా సుఖీభవ కింద ప్రతి రైతుకు ఈ ప్రభుత్వం ఏడాదికి రూ20వేల ఆర్థిక సాయం అందిస్తోంది. బడ్జెట్లో ఈ పథకానికి రూ.6,300 కోట్లు, ధరల స్థిరీకరణకు రూ.500 కోట్లు కేటాయించడం గమనార్హం. వ్యవసాయంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం ప్రాముఖ్యత ఇచ్చింది.

**తల్లికి వందనం అమలుతో రికార్డు సృష్టించిన మంత్రి లోకేష్**

సామాజిక న్యాయం బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళల సంక్షేమానికి బడ్జెట్లో రూ.91,527 కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనం. అందులో బీసీ సంక్షేమానికే రూ.51వేలకోట్లు కేటాయించడం నిజంగా చరిత్రే. విద్యకు పేదరికం అడ్డుగా మారకూడదన్న సత్సంకల్పంతో దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని విధంగా ఈ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తున్నాం. తల్లికి వందనం పథకం అమలుకు రూ.9,407 కోట్లు కేటాయింపులతో రాష్ట్రం దేశంలోనే ఒక రికార్డు సృష్టించిందని గర్వంగా చెబుతున్నా. సామాజిక పింఛన్ల చెల్లింపులకోసం రూ.27,714 కోట్లు కేటాయించడం మరో గొప్ప ఘనత.

**20 నెలల్లో 11.75శాతం జీఎస్డీపీ సామాన్యం కాదు..**

రాజధాని అమరావతి ఆర్థిక చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలవనుంది. ప్రజా రాజధాని నిర్మాణానికి రూ.6వేల కోట్లు కేటాయించారు. 20 నెలల కాలంలో 20 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ అనేది చంద్రబాబు, లోకేశ్‌లకే సాధ్యమైన ఎఛీవ్ మెంట్. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం దూసుకుపోతోంది. 20 నెలల్లో 11.75 జీఎస్డీపీ వృద్ధిరేటు సాధించడం సామాన్య విషయం కాదు. ఇది ఆర్థిక పునరుజ్జీవానికి బలమైన సంకేతం. ఈ బడ్జెట్ ముమ్మాటికీ ప్రజా ప్రయోజనాలకోసమే రూపొందించబడింది.

**ఇతర రాష్ట్రాల్లో రాష్ట్రప్రభుత్వంపై జరిగే చర్చను తెలుసుకుంటే వైకాపాకు జ్ఞానం వస్తుంది**

2019-24 మధ్య రాష్ట్రంపై పొరుగురాష్ట్రాల్లో ఎలాంటి చర్చ జరిగింది.. ఇప్పుడు కూటమిప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనపై ఏం చర్చ నడుస్తోందో ప్రతి ఒక్కరూ నిశితంగా గమనిస్తున్నారు. వైసీపీ నాయకులు బయటకు వెళ్లి ఫీడ్ బ్యాక్ తీసుకుంటే.. అసత్యాలు, అబద్ధాలతో సంక్షేమానికి, అభివృద్ధికి అడ్డుపడరు. ఇండియాలో ఏ రాష్ట్రానికి వెళ్లి పరిశీలించినా.. ఏపీలో చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు.. ఆయన దార్శనికత ఫలితాలు వైకాపా నేతలకు అర్థమవుతాయి. కళ్లుండి చూడలేని కబోదుల్లా మారి, రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి, అభివృద్ధికి అడ్డుపడాలనే వారి దుర్మార్గపు ఆలోచనలు మారాలి. వైకాపా నాయకులు దేశమంతా తిరిగితే వారికి కచ్చితంగా జ్ఞానం వస్తుందనే భావిస్తున్నాం.

## పాకల బీచ్ ఫెస్టివల్స్ ఘన విజయం ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి కొత్త మైలురాయి - హర్షం వ్యక్తం చేసిన నూకసాని బాలాజీ

పాకల (చైతన్యరథం): పాకల బీచ్ ఫెస్టివల్స్ ఘన విజయవంతంగా ముగిశాయి. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలకు రెండు లక్షల పైచిలుకు ప్రజలు హాజరై ఉత్సాహభరితమైన వాతావరణంలో పాల్గొనడం విశేషమని, ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వ్యాఖ్యానించారు. ప్రజల విశేష స్పందన పట్ల ఆనందం వ్యక్తం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్శకులు మరియు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో హెలీ రైడ్, పారామోటరింగ్, హాట్ ఎయిర్ బెలూన్, జెట్ స్కీ, స్కూబా డైవింగ్, స్పీడ్ బోటింగ్ వంటి అడ్వెంచర్ కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సమగ్ర సౌకర్యాలు, రాజుణ స్క్రీన్లు, సమన్వయపూర్వక ఏర్పాట్లు పర్యాటకులకు మెరుగైన అనుభవాన్ని అందించాయి. టూరిజం అధికారులు రెండు రోజుల పాటు పూర్తి అంకితభావంతో పనిచేశాయని అన్నారు.

## గుంటూరులో మొదలైన రిక్రూట్‌మెంట్ ర్యాలీ



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం అర్ధరాత్రి నుంచి అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభమైంది. అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ ర్యాలీని ప్రారంభించారు. అభ్యర్థులకు 400 మీటర్ల పరుగు పరీక్షలను జేసీ ప్రారంభించారు. ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఎడ్ల పందాలను ప్రారంభించిన గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ క్రీడలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని త్రిపురాంతకం క్షేత్రంలో, శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి మరియు బాల త్రిపురసుందరి దేవి అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించిన ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని ఎడ్ల పందాలను ప్రారంభించారు. రైతుల గర్వకారణమైన ఒంగోలు జాతి ఎడ్ల శక్తి, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికలుగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండలం టీడీపీ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు ఎడ్ల పందాలు నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రన్న మార్కాపురంగా మా జిల్లాకు పేరు పెట్టండి

**●అసెంబ్లీ సభ్యులంతా సీఎంకు సూచించాలని కోరిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



మార్కాపురం (చైతన్యరథం): నూతనంగా ఏర్పాటైన తమ జిల్లాకు చంద్రన్న మార్కాపురంగా పేరు పెట్టాలని అందుకు శాసనసభ్యులంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఒప్పించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. మంగళవారం ఏపీ అసెంబ్లీలో సుదీర్ఘంగా మాట్లాడారు. మొదటిగా మార్కాపురం జిల్లా ప్రకటించినందుకు నూతన జిల్లాకు చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు పెట్టుకుంటామని దయచేసి అసెంబ్లీ సభ్యులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఒప్పించాలని సభ్యులను సభా సాక్షిగా కోరారు. వైసీపీ హయాంలో రైతులు దగాపడ్డారని, దానిని గణాంకాలతో సహా అసెంబ్లీలో ప్రస్తావించారని, వెలుగొండ ప్రాజెక్టును గత వైసీపీ పాలకులు పూర్తికాకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి వెళ్ళిపోయి ఈ ప్రాంత ప్రజలను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ హయాంలో ఒక నెలలోనే రాష్ట్ర నిటిపారుదల శాఖ మంత్రి నాలుగుసార్లు సందర్శించడం చరిత్రలో ఎప్పుడు జరగలేదని తద్వారా ఈ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎంత కృత నిశ్చయంతో ఉందో తెలుస్తుందని నారాయణరెడ్డి పేర్కొన్నారు.

# మడకశిర అభివృద్ధి,సమస్యలపై సీఎంతో ఎం.ఎస్.రాజు ప్రత్యేక భేటీ

- మడకశిర బైపాస్ కెనాల్, రింగురోడ్డు, రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు తదితర అంశాలపై వినతులు
- 20 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ



ఉండవల్లి /మడకశిర (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఉండవల్లిలోని నివాసంలో మంగళవారం ఉదయం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దాదాపు 30 నిమిషాల పాటు ముఖ్యమంత్రితో ఎం.ఎస్.రాజు భేటీ కొనసాగింది. మడకశిర నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలన్నింటినీ ఎం.ఎస్.రాజు సీఎంకు కూలంకషంగా వివరించారు. ముఖ్యంగా... మడకశిర బైపాస్ కెనాల్, రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు, వేసవిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు, ఎస్సీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ వైర్ల తొలగింపు, నియోజకవర్గవ్యాప్తంగా అవసరం ఉన్న 20 సబ్ స్టేషన్ల ఏర్పాటు, వాటి ఆవశ్యకత, పుట్టపర్తి మరియు హిరియూరు జాతీయ రహదారి, నియోజకవర్గంలో రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు, మడకశిరకు రింగురోడ్డు నిర్మాణం, వంటి అంశాలపై సమగ్ర అభివృద్ధికి సంబంధించిన నివేదిక, వినతిపత్రాలన్నింటినీ ఎం.ఎస్.రాజు ముఖ్యమంత్రికి వివరించారు. వీటినన్నింటినీ పరిశీలించి, సమస్యలు అన్నీ విన్న ముఖ్యమంత్రి ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించారు. మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందనపై ఎం.ఎస్.రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాపికొండల అడవుల్లోకి చేరిన పెద్దపులి

- రెడియో కాలర్ ఏర్పాటు చేసిన ఆటవీశాఖ అధికారులు
- ఇటీవల తూగో జిల్లా జనాల్ని హడలెత్తించిన పెద్దపులి



పులిని బందిస్తున్న ఫైల్ ఫోటో

అమరావతి (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లాను హడలెత్తించిన పెద్దపులికి సంబంధించి అప్డేట్ వచ్చింది. విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూకు తరలించి.. అక్కడ డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అందించారు. అనంతరం మరోసారి పెద్దపులికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగా ఉందని తేల్చారు.. పులిని రోడ్డు మార్గంలో తీసుకెళ్లి పాపికొండలు అడవుల్లో వదిలేశారు. రెండు రోజుల క్రితమే ఈ పులిని అడవుల్లో వదిలేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు అటవీశాఖ అధికారులు పులికి రెడియో కాలర్ ఏర్పాటు చేశారు.. దాని ద్వారా పులి కదలికల్ని గుర్తిస్తారు. ఈ పులిని ఈ నెల 6న తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురంలో బంధించిన సంగతి తెలిసిందే. పెద్దపులి వారం పాటూ సంచరించి జనాలు టెన్షన్ పెట్టింది. ఈ పులి మహారాష్ట్ర నుంచి తెలంగాణ ప్రాంతం మీదుగా ఏలూరు జిల్లాకు చేరుకుంది. అక్కడి నుంచి గోదావరిని దాటి తూర్పుగోదావరి జిల్లాలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే తిరగడంతో జనాలు వణికిపోయారు. చివరికి పులి కూర్మాపురంలోని ఓ పాత ఇంట్లోకి చొరబడింది. వెంటనే అటవీశాఖతో పాటూ పుణె నుంచి వచ్చిన టీమ్, రెస్క్యూ టీమ్‌లు అక్కడికి చేరుకున్నాయి. పులికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చేందుకు ప్రయత్నించగా.. ఆ పాత ఇంట్లో నుంచి బయటకు వచ్చి వరి పొలాల్లోకి వెళ్లింది. అక్కడి నుంచి వెళ్లి ఓ పశువుల పాకలోకి చేరింది. అటవీశాఖ అధికారులు, పోలీసులు, పుణె నుంచి వచ్చిన టీమ్‌లు ఆ పాకకు సమీపంలోనే ఉన్నారు. పులి కదలికల్ని గమనిస్తూ బయటకు ఎలా వస్తుందో ఓ అంచనాకు వచ్చారు. ముందుగానే అవసరమైన వలలు ఏర్పాటు చేశారు. మత్తు ఇంజెక్షన్ గన్‌తో రెడీగా ఉన్నారు. ఆ తర్వాత పులి గేదెలపై దాడికి ప్రయత్నించింది. ఆ తర్వాత పులి బయటకు రావడంతో గన్ సాయంతో మత్తు ఇంజెక్షన్‌ను ఇచ్చారు. పులి కొద్ది దూరంలోనే చెరువు దగ్గర పడిపోయింది. ఆ తర్వాత పులిని బోనులో బంధించి రాజమహేంద్రవరం తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడి నుంచి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ వైద్యం అందించి తాజాగా పాపికొండలు అటవీ ప్రాంతంలో వదిలేశారు.

# కనిగిరి రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు చేపట్టండి

- ముదివర్తి-ముదివర్తిపాలెం వరకు కాజ్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయండి
- గంగపట్నం-పల్లిపాళెం ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించండి
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో వేమిరెడ్డి దంపతుల భేటీ



కోవూరు (చైతన్యరథం): కోవూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి విన్నవించారు. మంగళవారం వారు సీఎంను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ ఆధునికీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. ముదివర్తి–ముదివర్తిపాలెం వరకు కాజ్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. బుచ్చిరెడ్డిపాలెం ఫైర్ స్టేషన్‌కు అదనపు సిబ్బందిని వెంటనే నియమించాలని విజ్ఞప్తి చేశారు. కాలం చెల్లిపోయిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను పరిశీలించాలని, నిరుపేదల వైద్య సదుపాయాలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయాలని కోరారు. వేమిరెడ్డి దంపతు లు విన్నవించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కనిగిరి రిజర్వాయర్, వంతెనల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. సీఎంఆర్ఎఫ్ ఫైళ్ల క్లియరెన్స్‌కు సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వేమిరెడ్డి దంపతులతో సీఎంను కలిసిన వారిలో నెల్లూరు మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కూడా ఉన్నారు.

# మహిళలకు వెన్నుదన్నుగా నిలిచే రెండు కీలక పథకాలు

- మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్వాక్రా మహిళలకు తీపికబురు అందించిన ప్రభుత్వం
- గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం
- రూ.లక్ష వరకు పాపలా వడ్డీకి రుణాలు, ఎన్టీఆర్ విద్యాలక్ష్మీ పథకాలు ప్రారంభం



అమరావతి (చైతన్యరథం): మహిళా దినోత్సవాన్ని (మార్చి 8) పురస్కరించుకొని డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపికబురు అందించనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) ఏర్పాటై 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో డ్వాక్రా మహిళలకు వెన్నుదన్నుగా నిలిచే రెండు కీలక పథకాలతో పాటు మరిన్ని వరాలను ప్రకటించనున్నారు. వీటికి ఇప్పటికే ఆయన ఆమోదముద్ర వేశారు.

**రూ.లక్ష వరకు పావలా వడ్డీకి రుణం:** డ్వాక్రా మహిళల కుటుంబాల్లో చదువుకు, వివాహాలకు చేయూతనిచ్చేలా "ఎన్టీఆర్ విద్యాలక్ష్మి", "ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి" పథకాలను సెర్ప్ అధికారులు రూపొందించారు. ఈ పథకాల కింద స్త్రీ నిధి బ్యాంకు (సెర్ప్ పరిధి) ద్వారా గరిష్ఠంగా రూ.లక్ష వరకు పావలా వడ్డీకి రుణం అందిస్తారు. ఇందుకు సంబంధించి విధివిధానాలు ఖరారు చేశారు. గతేడాది అక్టోబరులోనే వీటిని అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించినా సీఎం ఆదేశాల మేరకు పథకాల అమలులో లోపాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు అధికారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. తాజాగా మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చేతుల మీదుగా ఈ పథకాలను ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకం:** పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలకు చెల్లించాల్సిన ఫీజుకు అనుగుణంగా అవసరమైన మొత్తాన్ని తీసుకోవచ్చు. గరిష్ఠంగా ఇద్దరు పిల్లల చదువుకు రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణసాయం 4% వడ్డీ (పావలా వడ్డీ)కి ఇస్తారు. తీసుకున్న మొత్తానికి అనుగుణంగా చెల్లింపు వాయిదాల సంఖ్య ఉంటుంది. గరిష్ఠంగా 48 వాయిదాల్లో చెల్లించాలి. అడ్మిషన్ లెటర్, ఫీజు చెల్లింపు విధానం, ఇనిస్టిట్యూట్ వివరాలు, రసీదులు సమర్పించాలి. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో సభ్యురాలి బ్యాంకు ఖాతాలో నేరుగా నగదు జమ చేస్తారు.

**ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి:** సభ్యురాలి కుమార్తె వివాహానికి ఈ పథకం వర్తిస్తుంది. అవసరానికి అనుగుణంగా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు (గరిష్ఠంగా) రుణంగా తీసుకునే వెసులుబాటు ఉంది. 4% వడ్డీ (పావలా వడ్డీ)కి ఇస్తారు. తీసుకున్న మొత్తానికి అనుగుణంగా చెల్లింపు వాయిదాల సంఖ్య ఉంటుంది. గరిష్ఠంగా 48 వాయిదాల్లో చెల్లించాలి. లగ్నపత్రిక, శుభకార్యం నిర్వహణకు సంబంధించిన పత్రం, పెళ్లి ఖర్చు అంచనా సమర్పించాలి. పరిశీలన అనంతరం నేరుగా సభ్యురాలి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారు.

# అమరేశ్వరుని రథోత్సవంలో డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు



అమరావతి (చైతన్యరథం): అమరావతి అమరలింగేశ్వర స్వామి రథయాత్రలో మంగళవారం ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, గురజాల జగన్ మోహన్, జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి, శ్రద్ధలతో విశేషంగా రథయాత్ర సాగింది. రాష్ట్రంపై స్వామివారి దివ్య ఆశీస్సులు ఉండాలని వేడుకున్నామని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసే శక్తిని స్వామివారు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల పై స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని స్వామివారి కటాక్షంతో ప్రజలు మరింతగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆస్వామిని వేడుకోవడం జరిగిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వెల్లడించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, ఏటూకూరి బ్రహ్మయ్య, నందిగం ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రాన్స్ సహకారంతో హెలికాప్టర్ల తయారీ: మోదీ




ముంబై: భారత్‌కు ప్రత్యేక భాగస్వామిగా ఫ్రాన్స్‌ను ప్రధాన నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌తో కలిసి కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్-125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను ప్రధానమంత్రి వర్చువల్ తరహాలో ప్రారంభించారు. ఫ్రాన్స్ సహకా రంతో ఎవరెస్ట్ ఎత్తు వెళ్లగలిగే హెలికాప్టర్లను ఇండియాలోనే తయారు చేస్తామని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ముంబైలోని లోక్‌భవన్‌లో ఇరువురు నేతలు సమావేశ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అనంతరం సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.

**ఎల్లలులేని బంధం**

ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం దిశగా బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాయని, రెండుదేశాల మధ్య మైత్రీ సంబంధాలకు ఎల్లలు లేవని మోదీ అన్నారు. లోతైన సముద్రాల నుంచి ఎత్తైన ఎవరెస్ట్ వరకూ తమ భాగస్వామ్యం కొనసాగుతుందన్నారు. రఫేల్ జెట్‌ల నుంచి ఎవరెస్టంత ఎత్తు వెళ్లగలిగే హైలికాప్టర్లను ఫ్రాన్స్ సహకారంతో భారత్‌లోనే తయారు చేయనున్నామని, ప్రపంచ దేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తామని చెప్పారు. ఇవాల్టి కల్లోలిత ప్రపంచంలో అంతర్జాతీయ సుస్థిరతను సాధించే భాగస్వామ్యం ఇదని అన్నారు. కొన్ని రోజులక్రితమే ఐరోపా కూటమితో చారిత్రక స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పం దం కుదుర్చుకున్నామని గుర్తుచేశారు.

**విశ్వసనీయ భాగస్వామి**

భారత్‌ను తమకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ అన్నారు. చట్టబద్ధ పాలనను ఇరుదేశాలు బలంగా విశ్వసిస్తాయని, ఆచరణలో చూపెడుతున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తమ సహకారం ఉంటుందన్నారు. ఇరుదేశాల రక్షణ సంబంధాలు రాఫెల్ జెట్ల నుంచి సబ్‌మెరైన్ల వరకూ విస్తరించినట్టు చెప్పారు.

**ఒకే కారులో మోదీ-మెక్రాన్**



భారత్‌లో పర్యటిస్తున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌తో స్నేహబంధాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చాటుకున్నారు. ఒకే కారులో ఇరువురూ కలిసి ప్రయాణించారు. ముంబైలో ద్వైపాక్షిక, ప్రతినిధుల స్థాయి చర్చల్లో ఉభయనేతలు మంగళవారం పాల్గొన్నారు. మీడియా సంయుక్త సమావేశానంతరం ఇరువురూ ఒకే కారులో ఇండియా-ఫ్రాన్స్ ఇన్నొవేషన్ ఫోరమ్ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ పోస్ట్ చేశారు. 'ముంబైలోని లోక్‌భవన్‌లో చర్చలు, మీడియా సమావేశం అనంతరం అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి ఇండో-ఫ్రాన్స్ ఇన్నొవేషన్ ఫోరంలో పాల్గొనేందుకు కలిసి బయలుదేరాం' అని ఆ పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. ఇన్నొవేషన్, ట్రేడ్, టెక్నాలజీ తదితర రంగాల్లో సహకారం పెంపుపై ఇరుదేశాలు దృష్టి సారించిన నేపథ్యంలో అగ్రనేతలిద్దరి మధ్య సాన్నిహిత్యం ప్రాధాన్యం సంతరించు కుంది. గ్లోబల్ నేతలతో కలిసి కారులో మోదీ ప్రయాణించడం ఇదే మొదటి సారి కాదు. ఈనెల మొదట్లో మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం తో కలిసి కౌలాలంపూర్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు కారులో ప్రయాణించారు. గత ఏడాది డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇండియా పర్యటనకు వచ్చినప్పుడు ప్రొటోకాల్‌ను మోదీ పక్కనపెట్టి విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఒకే కారులో లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి ఇరువురూ కలిసి ప్రయాణించారు. గత నెలలో భారత్‌లో అధికార పర్యటకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌తో గుజరాత్‌లో కలిసి కారులో ప్రయాణించారు. గత జనవరిలో యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ భారత్ పర్యటనకు వచ్చినప్పుడు ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు మోదీ స్వాగతం పలికారు. అనంతరం ఒకే కారులో కలిసి ప్రయాణించారు.

**మెక్రాన్‌తో ముంబైలో మోదీ భేటీ**

ముంబై: భారత పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముంబైలో భేటీ అయ్యారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి మెక్రాన్ ముంబైకి వచ్చారు. దీంతో ప్రధాని మోదీ మహారాష్ట్ర లోక్‌భవన్‌కు మంగళవారం మధ్యాహ్నం చేరుకుని మెక్రాన్‌కు సాదర స్వాగతం పలికారు. లోక్‌భవన్ వద్ద ప్రధానికి మహారాష్ట్ర, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ స్వాగతం పలికారు. మెక్రాన్ తన పర్యటనలో భాగంగా ఫస్ట్ లేడీ బ్రిగిట్టె మెక్రాన్‌తో కలిసి మంగళవారం ఉదయం తేజ్ హోటల్ వద్ద 2008 ముంబై ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. మెక్రాన్ పర్యటనను స్వాగతిస్తూ ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా మంగళవారం ఉదయం పోస్ట్ పెట్టారు. మెక్రాన్‌కు స్వాగతమని, ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య చర్చలు వివిధ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నామని అన్నారు. ముంబై, ఢిల్లీలో మెక్రాన్‌తో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్టు మోదీ పేర్కొన్నారు. మెక్రాన్ భారత్ పర్యటనలో భాగంగా ఈనెల 19న ఢిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొంటారు. మెక్రాన్-మోదీ మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల్లో భారత్‌కు 114 రఫేల్ యుద్ధ విమానాల సరాఫరాకు ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం దేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలువనుంది.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సు ప్రారంభం

- తొలిరోజు భారీగా ప్రతినిధులు
- స్పందించిన అశ్వినీ వైష్ణవ్




భారత్ అతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. తొలిరోజు సందర్శకులు భారీగా రావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారీ క్యూలైన్లు, ప్రవేశ ఆలస్యంతో ఇబ్బందులు తలెత్తాయి. దీనిపై కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ.. సదస్సుకు హాజరైన వారికి క్షమాపణలు చెప్పారు. సదస్సు సజావుగా సాగేలా చూస్తామని హామీ ఇచ్చారు. 'ఇది ప్రపంచంలోనే అతి పెద్ద ఏఐ సమిట్. ఈరోజు 70 వేల మంది ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. సోమవారం జరిగిన సమిట్‌లో ఎవరైనా సమస్యలు. ఎదుర్కొని ఉంటే. దానికి ప్రభుత్వం తరపున క్షమాపణలు కోరుతున్నాం. మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి. ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించడానికి మా బృందం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది' అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. కాగా సోమవారం సాయంత్రం ఏఐ సమిట్ ప్రారంభమైన సమయంలో భారత మండపం వద్ద సిబ్బంది. రద్దీని నియంత్రించలేకపోయారని పలువురు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. అందరికి సరిపడా కుర్చీలు, ఇతర సదుపాయాలు లేవన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లలో యూపీఐ పేమెంట్ సదుపాయం లేదని, లోపలికి వెళ్లడానికి గంటల తరబడి లైన్లలో వేచి ఉండాల్సి వచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. పలు స్టాళ్ల వద్ద తొక్కిసలాట వంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు.




## బిల్‌గేట్స్ ఏఐ సమ్మిట్ ప్రసంగం ఓకే..

**స్పష్టతనిచ్చిన ఫౌండేషన్!**

న్యూఢిల్లీ: ప్రపంచ టెక్ దిగ్గజం బిల్ గేట్స్ ఢిల్లీ వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ ఏ సమ్మిట్‌లో ప్రసంగిస్తారా? లేదా? అనే దానిపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. మీడియాలో వస్తున్న వార్తలను తోసిపుచ్చుతూ, ఆయన షెడ్యూల్ ప్రకారమే సదస్సుకు హాజరవుతారని బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. దీంతో బిల్‌గేట్స్ ఫిబ్రవరి 19, 2026 గురువారం ఉదయం గం. 11:50 నుంచి 12:02 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపం ప్లీనరీ హాల్ – ఏలో షెడ్యూల్ ప్రకారమే ప్రసంగించబోతున్నారు. మంగళవారం ఉదయం సడన్‌గా సమ్మిట్ అధికారిక వెబ్‌సైట్ నుంచి బిల్ గేట్స్ పేరు, ఫొటో మాయమయ్యాయి.. అంటూ జాతీయ, అంతర్జాతీయ మీడియాతో కథనాలు వచ్చాయి. దీంతో అయితే తాజా నివేదికల ప్రకారం గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి ఒకరు 'బిల్ గేట్స్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరవుతున్నారని చెప్పారు. సామ్ ఆల్ట్‌మాన్, సుందర్ పిచాయ్, బ్రాడ్ స్మిత్ ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఏఐ ప్రభావం, బాధ్యతా యుతమైన వినియోగానికి సంబంధించి ఈ సదస్సు దిశానిర్దేశం చేస్తోంది.



## కమల్ హాసన్ పార్టీకి టార్చిలైటు గుర్తు

చెన్నై: కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం (వీఎంవీ) పార్టీకి టార్చిలైట్ గుర్తును భారత ఎన్నికల సంఘం మంగళవారంనాడు కేటాయించింది. 2026 పుదుచ్చేరి ఎన్నికల్లో ఎంఎన్ఎం పోటీ చేసేందుకు ఈ గుర్తును కేటాయించినట్టు ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విషయాన్ని పార్టీ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలియజేసింది. కాగా, తమిళనాడులో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ టార్చిలైట్ గుర్తుతోనే ఎంఎన్ఎం పోటీ చేయనుంది.

## నటికి దారుణ అనుభవం

- ప్రైవేటు వీడియోలు తీసి బెదిరింపులు

ఇండోర్ స్టేడియంలో ఈవెంట్‌కు వెళ్లిన 32 ఏళ్ల కన్నడ నటికి దారుణమైన అనుభవం ఎదురైంది. కొందరు దుర్మార్గులు ఆమె ప్రైవేట్ వీడియో తీసి బెదిరింపులకు దిగారు. వారి వేధింపులు భరించలేకపోయిన నటి బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. వేధింపుల గురించి ఫిర్యాదు చేసింది. నటి తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. ఫిబ్రవరి 7వ తేదీన ఆ నటి ఓ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈవెంట్‌కు వెళ్లింది. అక్కడ



ఉమెన్స్ రెస్ట్‌రూమ్‌ను ఉపయోగించింది. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఆ రెస్ట్ రూమ్‌లో సీక్రెట్ కెమెరా పెట్టి, వీడియోను చిత్రీకరించారు. ఆ వీడియోను అడ్డుపెట్టుకుని నటిపై బెదిరింపులకు దిగారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా డబ్బులు డిమాండ్ చేశారు. అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని బెదిరించారు. వారి వేధింపులు రోజురోజుకూ పెరగటంతో చివరకు.. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను ఉపయోగించి వారిని పట్టుకోవటానికి ప్రయత్నిస్తున్నారు.

# యూనస్ నోటీ పాచి మాట!

**'సెవెన్ సిస్టర్స్'ను ప్రస్తావిస్తూ భారత్‌పై కవ్వింపులు**



బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో.. తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ సోమవారం పదవినుంచి వైదొలిగారు. ఈ సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో మరోసారి భారత వ్యతిరేక వైఖరిని ప్రదర్శించారు. ఈశాన్య రాష్ట్రాలైన 'సెవెన్ సిస్టర్స్'ను ప్రస్తావిస్తూ అక్కసు వెళ్లగక్కారు. “విశాల సముద్రం మా దేశానికి కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానం కావడానికి బంగ్లాదేశకు ఉన్న మార్గమది. నేపాల్, భూటాన్, సెవెన్ సిస్టర్స్‌తో కలిసి ఈ ప్రాంతం గొప్ప ఆర్థిక సామర్థ్యాన్ని కలిగిఉంది” అని యూనస్ తన ప్రసంగంలో వ్యాఖ్యానించారు. భారత్ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. మన ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్‌తో కలిపి ఓ సబ్–రీజియన్‌గా పేర్కొనడం రెచ్చగొట్టే చర్యేనని స్పష్టమవుతోంది. మన దేశంపై యూనస్ ఇలా నోరు పారేసుకోవడం కొత్తేం కాదు.గతంలో చైనా పర్యటన సందర్భంగా భారత ఈశాన్య రాష్ట్రాల గురించి ప్రస్తావించారు. ఈ రాష్ట్రాల వారు సముద్రానికి చేరుకోవడానికి వేరే మార్గం లేదని, ఈ ప్రాంతంలో సముద్రానికి తామే రక్షకులమని అన్నారు. చైనా ఆర్థిక బేస్‌ను విస్తరించుకోవడానికి ఇది భారీ అవకాశం అంటూ కవ్వింపులకు పాల్పడ్డారు. ఈ వ్యాఖ్యలను నాడు భారత్ తీవ్రంగా ఖండించింది. ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయా, మిజోరం, నాగాలాండ్, త్రిపురను సెవెన్ సిస్టర్స్‌గా పిలుస్తారని తెలిసిందే.

# అమెరికాలో భారతీయుడి అరెస్ట్

**- పిల్లలపై లైంగిక వేధింపుల అభియోగాలు**



పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో భారత్‌కు చెందిన వ్యక్తి అమెరికాలో అరెస్ట్ అయ్యాడు. నిందితుడిని ఓడెల యశస్వీ కొత్తపల్లిగా గుర్తించారు. సరైన పత్రాలు లేకుండా అతడు అగ్రరాజ్యంలోకి ప్రవేశించినట్టు అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వెల్లడించారు. ఈమేరకు సామాజిక మాధ్యమాల్లో ప్రకటన విడుదల చేశారు. న్యూజెర్సీలో 13ఏళ్ల లోపు చిన్నారులను నిందితుడు లైంగికంగా వేధించినట్టు అభియోగాలు నమోదయ్యాయి. అంతేగాక.. దొంగతనాలు, శాంతి భద్రతలకు భంగం కలిగించడం వంటి నేరాలతోనూ అతడికి సంబంధాలు ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. అయితే, నిందితుడిపై కేసు ఎక్కడ నమోదైంది? ఎప్పుడు అరెస్ట్ చేశారు?వంటి పూర్తి వివరాలను మాత్రం అమెరికా ఇమిగ్రేషన్ అధికారులు వెల్లడించలేదు. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, అతడిని దేశం నుంచి బహిష్కరించేందుకు న్యాయపరమైన ప్రక్రియ ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. సరైన పత్రాలు లేకుండా అమెరికాలోకి ప్రవేశించారన్న కారణంతో గతేడాది పెద్దసంఖ్యలో భారతీయులను అగ్రరాజ్యం నుంచి వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. దాదాపు 3,800 మంది భారత పౌరులను అమెరికా స్వదేశానికి తిప్పిపంపింది.

# వీసా హక్కు కాదు

**- అమెరికా విదేశాంగ శాఖ**



కఠిన వీసా విధానాలపై అమెరికా విదేశాంగ శాఖ మరోసారి స్పందించింది. వీసా అనేది హక్కు కాదని, విదేశీ పర్యాటకులు దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడితే దాన్ని రద్దు చేస్తామని హెచ్చరించింది. విద్యార్థులు. టూరిస్టులు, జర్నలిస్టులు సహా అన్నివర్గాల వారికి ఈ విధానం వర్తిస్తుందని స్పష్టం చేసింది. గడిచిన ఏడాదిలో అనేక వీసాలను రద్దు చేసినట్టు పేర్కొంది. “వీసా అనేది హక్కు కాదు. దీనికి రాజ్యాంగబద్ధమైన హక్కు లేదు. టూరిస్టులకు మా దేశంలోకి ప్రవేశించేందుకు ఇచ్చే ఓ అనుమతి మాత్రమే. ఈ విషయాన్ని పదేపదే చెప్తున్నప్పటికీ కొంతమంది దీన్ని అర్థం చేసుకోలేక పోతున్నారు. టూరిస్టుల ముసుగులో మా దేశంలోనికి ప్రవేశించి, మా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేక చర్యలకు పాల్పడితే, వారి వీసాను రద్దు చేస్తాం” అని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. హంగేరియన్ ప్రధానితో భేటీ సందర్భంగా ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. వీసాల జారీ విధానాన్ని ఇటీవల మరింత కఠినతరం చేసిన అమెరికా.. గత నెల అనేక దేశాలకు వీసా జారీ నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ జాబితాలో ఉన్న దేశాల సంఖ్య 75కు చేరుకుంది. ఆయా దేశాలనుంచి వచ్చే వలసదారులు అమెరికన్ల ఉపాధి అవకాశాలను ఆమోదయోగ్యం కాని స్థాయిలో ప్రభావితం చేస్తున్నారని వైట్‌హౌస్ వర్గాలు ఇటీవల పేర్కొన్నాయి.

# చైనా మెరైన్ కోర్ ఏర్పాటు

**అమెరికా బాటలో ప్రత్యేక సైనిక దళం**



అమెరికా మెరైన్ కోర్ మాదిరిగా చైనా సైతం సైనిక దళాన్ని సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సైనిక ఆపరేషన్లు చేసేందుకు చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ మెరైన్ కోర్ పేరుతో 30,000 మంది సైనికులను సిద్ధం చేసినట్టు బీజింగ్ వెల్లడించింది. ఈ సముద్ర, భూ బలగాల సేవా శాఖ (మెరైన్ కోర్)లో ఆరు ఆర్మీ బ్రిగేడ్లు, రెండు యుక్తి బ్రిగేడ్లు, ఒక నావల్ షిప్ బోర్న్ ఏవియేషన్ బ్రిగేడ్, స్పెషల్ ఆపరేషన్స్ బ్రిగేడ్లు ఉన్నట్లు తెలిపింది. దీంతో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మెరైన్ కోర్ ఉన్న దేశంగా చైనా నిలిచింది.

**మొదటిస్థానంలో అమెరికా ఉంది**

ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య సంక్షోభాలు తలెత్తుతున్న నేపథ్యంలో దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నావికా దళంలో ఓ విభాగంగా ఈ కోర్‌ను ఏర్పాటు చేసినట్టు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ మెరైన్ కోర్ కమాండర్ వెల్లడించారు. చైనా జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వేగవంతమైన సముద్ర విస్తరణ, సంక్షోభ ప్రతిస్పందన కోసం దీనిని రూపొందించామన్నారు. సముద్ర, విదేశీ భద్రతా పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు, కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు, భద్రతా ముప్పును, సైనిక అవసరాలను అంచనా వేసేందుకు, అభివృద్ధిని, పోరాట సామర్థ్యాలను వేగవంతం చేసేందుకు మెరైన్ కోర్‌ను ఉపయోగించుకోనున్నట్లు తెలిపారు.

# బంగ్లా ప్రధానిగా తారిఖ్

**- ప్రమాణ స్వీకారం చేయించిన అధ్యక్షుడు షాబుద్దీన్**



బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఆయనతోపాటు పలువురు క్యాబినెట్ మంత్రులతో ప్రమాణం చేయించారు. రాజధాని నగరం ఢాకాలో ఈ కార్యక్రమం జరిగింది. బంగ్లా ఆహ్వానం మేరకు కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యారు.

**35ఏళ్ల తర్వాత తొలి పురుష ప్రధాని..**

బంగ్లాదేశ్‌లో గత 35 ఏళ్లుగా మహిళలే ప్రధానులుగా కొనసాగారు. ఈ కాలంలో అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా, బీఎన్పీపీ నాయకురాలు ఖాలిదా జియాలే దేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు బీఎన్‌పీ చైర్మన్‌గా ఉన్న తారిఖ్ రెహమాన్ 35 ఏళ్ల తర్వాత ఆ పదవిని అధిష్ఠించిన పురుష ప్రధానిగా నిలిచారు. ఖాలిదా జియా కుమారుడైన రెహమాన్ 2008లో బంగ్లా విడిచి వెళ్లారు. 17ఏళ్ల పాటు బ్రిటన్‌లో ప్రవాస జీవితం గడిపారు. గతేడాది డిసెంబరులోనే స్వదేశానికి వచ్చారు. తల్లి మరణించడంతో పార్టీ బాధ్యతలు స్వీకరించి బీఎన్‌పీని విజయపథంలో నడిపారు. ఎన్నికల్లో తాను పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ ఆయన గెలుపొందారు. 299 పార్లమెంట్ స్థానాలకుగానూ 209చోట్ల పార్టీ విజయం సాధించింది. 2024లో హసీనా ప్రధాని పదవిని కోల్పోయిన తర్వాత నేడు బంగ్లాలో ప్రజాస్వామ్యయుతమైన ప్రభుత్వం ఏర్పడింది.

# ఇమ్రాన్‌ఖాన్‌కు అనారోగ్యం

**- పాకిస్థాన్‌కు కపిల్‌దేవ్, గవాస్కర్ రిక్వెస్ట్**



పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాక్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఇమ్రానాఖాన్ ఆరోగ్య పరిస్థితిపై కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఆయన కుడికన్ను చూపు 85శాతం కోల్పోయినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయనకు అంతర్జాతీయంగా మద్దతు దక్కుతోంది. మెరుగైన చికిత్స అందించాలని దిగ్గజ క్రికెటర్లు పాక్ ప్రభుత్వాన్ని కోరారు. 14మంది సంతకాలు చేసిన ఒక ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. వారిలో టీమ్ ఇండియా మాజీ కెప్టెన్లు కపిల్‌దేవ్, సునీల్ గావస్కర్ ఉన్నారు. వారిద్దరితోపాటు సంతకాలు చేసిన వారిలో మాజీ కెప్టెన్లు మైఖెల్ అథర్టన్, అలన్ బోర్డర్, మైఖెల్ బ్రే, గ్రెగ్ చాపెల్, ఇయాన్ చాపెల్, బెలిందా క్లాక్, డేవిడ్ గ్రోవర్, కిమ్ హ్యూస్, నాజిర్ హుస్సేన్, క్లైవ్ లాయిడ్, స్టీఫెన్ వా, జాన్ రైట్ ఉన్నారు. “క్రికెట్‌కు ఇమ్రాన్ ఖాన్ చేసిన సేవలకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నాయకత్వం, క్రీడాస్ఫూర్తి ఎందరికో ఆదర్శం. అంతేగాకుండా దేశం సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా తన ప్రజలను నడిపించారు. ఆయన ఆరోగ్యం గురించి ఇటీవల కాలంలో వినిపిస్తోన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆయనకు నిపుణులైన వైద్యుల దగ్గర చికిత్స అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా నిర్బంధ పరిస్థితులు ఉండేలా చూడాలి. కుటుంబ సభ్యులు ఆయన్ను చూసేందుకు అనుమతించాలి. ఎలాంటి అడ్డంకులు లేకుండా న్యాయపరమైన ప్రక్రియకు అవకాశం కల్పించాలి” అని ఈ మాజీలు కోరారు.

పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఇమ్రాన్ ఖాన్ .. ఆరోగ్య పరిస్థితి ఇటీవల చర్చనీయాంశమైంది. రావల్పిండిలోని జైల్లో ఉన్న ఆయనపై అక్కడి సిబ్బంది అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని సమాచారం. జైలు గదిలో సుదీర్ఘకాలంగా ఒంటరిగా ఉంచడంతో ఆయన కంటిచూపు కోల్పోతున్నారని, ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తోందని తెలిసింది. ఈ మేరకు పాక్ సుప్రీంకోర్టు నియమించిన న్యాయవాది పరిశీలనలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ పరిణామాలపై స్పందించిన సుప్రీంకోర్టు.. వెంటనే ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా.. ఇమ్రాన్ కెప్టెన్సీలోనే 1992లో పాక్ జట్టు వరల్డ్ కప్ గెలిచింది.

# సింగ్ జోరు..స్కాట్లాండ్‌పై నేపాల్ ఘన విజయం

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ముంబై లోని వాంఖడే స్టేడియం వేదికగా నేపాల్-స్కాట్లాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నేపాల్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. నేపాల్ జట్టుకు 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. స్కాట్లాండ్ ఓపెనర్ మైఖెల్ జోన్స్(71; 45 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. జార్జ్ మున్సీ (27), బ్రాండన్ మెక్‌ముల్లన్(25) పర్వాలేదనిపించారు. రిచీ బెర్రింగ్టన్ (10), టామ్ బ్రూసీ(5), మాథ్యూ క్రాస్(4), లీస్క్(4) విఫలమయ్యారు. మార్క్ వాట్ (10), డేవిడ్‌సన్(1లి) నాటౌట్‌గా నిలిచారు. కాగా నేపాల్ బౌలర్లలో సోంపాల్ కమీ 3, నందన్ యాదవ్ 2, రోహిత్ పాడేల్, కుషల్ చెరొక వికెట్ పడగొట్టారు. కాగా స్కాట్లాండ్, నేపాల్ జట్లు ఇప్పటికే గ్రూప్ స్టేజి నుంచి ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే. నామమాత్రపు మ్యాచుల్లో



ఇరుజట్లు తలపడుతున్నాయి.

**అదరగొట్టిన దీపేందర్‌సింగ్**

అనంతరం 171 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన నేపాల్ దూకుడుగానే ఆడింది. ఆ జట్టులో దీపేందర్ సింగ్ 23 బంతుల్లోనే 50 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కుశాల్ బూర్టెల్ 43, అరీఫ్ షేక్ 33 రాణించారు. 19.2 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది.



## కెనడాపై న్యూజిలాండ్ ఘన విజయం




*టీ20 వరల్డ్‌కప్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో కెనడాపై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై లోని చిదంబరం స్టేడియం వేదికగా న్యూజిలాండ్, కెనడా జట్లు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ ఎంచుకుం ది. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 15.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ యువరాజ్ సమ్రా బ్యాట్‌తో(65 బంతుల్లో 110 పరుగులు) రాణించాడు. 58 బంతుల్లోనే శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలో అతి పిన్న వయసులో (19 ఏళ్ల 141 రోజులు) టీ20 వరల్డ్ కప్‌లో సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డ్ పాకిస్థాన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్(22 ఏళ్ల 127 రోజులు) పేరిట ఉండేది. మరో నాలుగు బంతుల్లో ఇన్నింగ్స్ ముగుస్తుంద నగా యువరాజ్.. జాకబ్ డఫీ బౌలింగ్‌లో గ్లెన్ ఫిలిప్స్‌నకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరో ఓపెనర్ కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా 36 పరుగులతో రాణించాడు. నవ్‌నీత్ ధలీవాల్ (10), నికోలస్ కిర్టన్ (2) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. హర్ష్ థాకర్ (3), డిల్లాన్ హేలిగర్ (8) నాటౌట్‌గా నిలిచారు. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయిన కెనడా 173 పరుగులు చేసింది. న్యూజి లాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫీ, కేల్ జెమీసన్, జేమ్స్ నీషమ్ తలో వికెట్ తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కివీస్ జట్టు.. 15.1 ఓవర్లలో 176 పరుగులు చేసింది. అయితే ప్రారంభంలో న్యూజిలాండ్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. కివీస్ స్కోర్ 30 పరుగుల వద్ద ఓపెనర్లిద్దరూ ఔటయ్యారు. టిమ్ సీఫర్ట్(6), ఫిన్ అలెన్(21) స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరారు. ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్(76), రచిన్ రవీంద్ర(59) జోడీ కెనడా బౌలర్లపై విరుచుకపడ్డారు. వీరిద్దరూ కలిసి 146 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మరో నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని అందుకున్నారు. ఇక కెనడా బౌలర్లలో డిలాన్ హీలిగర్, సాద్ బిన్ జాఫర్ చెరో వికెట్ సాధించారు. ఈ మ్యాచ్ విజయంతో న్యూజిలాండ్ జట్టు సూపర్-8కి చేరింది.*

## టీ20 ప్రపంచకప్..

# సూపర్ 8కు ఏడు జట్లు

మరో నాలుగు రోజుల్లో టీ20 ప్రపంచకప్ సూపర్ 8 దశ మొదలవ్వబోతోంది. ఇప్పటికే ఏడు టీమ్లు క్వాలిఫై అవ్వగా.. మరో స్థానం పెండింగ్లో ఉంది. ఈ నేపథ్యంలో ఏ జట్టుకు ఎంత వరకు అవకాశం ఉందో చూద్దాం.




**గ్రూప్ ఏలో ఇలా**

- ఆడిన మూడు మ్యాచులూ గెలిచిన భారత్ అప్పటికే సూపర్ 8కి క్వాలిఫై అయింది.
- బుధవారం నమీబియాతో జరిగే మ్యాచ్లో విజయం సాధిస్తే పాకిస్థాన్ తర్వాత దశకు వెళుతుంది.
- బుధవారం జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై నమీబియా విజయం సాధిస్తే యూఎస్ఏ సూపర్ దీకి వెళుతుంది.
- పాకిస్థాన్‌పై గెలిచాక... భారత్‌పై 140 పరుగులు లేదా 17 ఓవర్లు మిగిలి ఉండగా నమీబియా గెలిస్తే నెదర్లాండ్స్ నెక్స్ట్ పేజీకి వెళుతుంది.
- నమీబియా ఇప్పటికే టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోయింది..

**గ్రూప్ బీ లెక్క ఇదీ**

- గ్రూప్ దశలో మూడుకు మూడు మ్యాచ్లు గెలిచిన శ్రీలంక సూపర్ 8కి అర్హత సాధించింది.
- రెండు మ్యాచుల్లో గెలిచి, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో 5పాయింట్లతో జింబాబ్వే తర్వాత దశకు వెళ్లింది.
- మూడింట రెండు ఓటములతో ఆస్ట్రేలియా నాలుగులో మూడు మ్యాచులతో ఐర్లాండ్ టోర్నీ నుంచి బయటకు వచ్చేశాయి.
- మూడు మ్యాచ్లూ ఓడిపోయిన ఒమన్ టోర్నీ నుంచి ఇప్పటికే ఎలిమినేట్ అయిపోయింది.

**తేలిన సీ,డీ లెక్కలు**

- గ్రూప్ సీలో మూడింట మూడు మ్యాచ్‌లు నెగ్గి వెస్టిండీస్ నాలుగులో మూడు నెగ్గిన ఇంగ్లాండ్ సూపర్=8కి క్వాలిఫై అయ్యాయి. టోర్నీ నుంచి నేపాల్, ఇటలీ, స్కాట్లాండ్ ఎలిమినేట్ అయ్యాయి.
- గ్రూప్ డీలో మూడు మ్యాచ్‌లు నెగ్గిన దక్షిణాఫ్రికా సూపర్ 80 క్వాలిఫై అయింది. నాలుగు మ్యాచుల్లో గెలిచిన న్యూజిలాండ్ తర్వాతి దశకు వెళ్లింది. ఆఫ్ఘానిస్థాన్, యూఏఈ, కెనడా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోయాయి.

## సూపర్ 8కి జింబాబ్వే..ఆస్ట్రేలియా ఇంటికి

### వర్షం కారణంగా ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దు




టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని పల్లెకెలె వేదికగా జరగాల్సి ఐర్లాండ్-జింబాబ్వే మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా టాస్ కూడా పడకుండానే పోరుకు తెరపడింది. పిచ్ క్యురేటర్లతో మాట్లాడి అంపైర్లు తమ తుది నిర్ణయాన్ని వెల్లడిం చారు. కాగా మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ మ్యాచ్‌కు వరుణుడు తీవ్ర ఆటంకం కలిగించాడు. దీంతో ఐర్లాండ్-జింబాబ్వే జట్లకు చెరొక పాయింట్ లభించింది. ఈ పరిణామంతో జింబాబ్వే జట్టు సూపర్ 8కు అర్హత సాధించింది. గ్రూప్ బీలో ఉన్న ఈ జట్టు మూడు మ్యాచ్‌లు రెండింట్లో విజయం సాధించింది. దీంతో ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ స్టేజిలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. గ్రూప్ బిలో శ్రీలంక, జింబాబ్వే సూపర్ 8కు అర్హత సాధించగా.. ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ ఎలిమినేట్ అయ్యాయి. కాగా సూపర్ 8కి క్వాలిఫై అయిన ఏడో జట్టుగా జింబాబ్వే నిలిచింది. గ్రూప్ సీలో వెస్టిండీస్, ఇంగ్లండ్ తదుపరి దశకు అర్హత సాధించగా.. స్కాట్లాండ్, ఇటలీ, నేపాల్ ఎలిమేట్ అయ్యాయి. గ్రూప్ డీలో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ సూపర్ 8కి చేరుకున్నాయి. కేవలం గ్రూప్ ఏలో భారత్ సూపర్ 8కి చేరుకోగా.. యూఎస్ఏ, పాకిస్థాన్ జట్లు రెండో స్థానం కోసం పోటీ పడుతున్నాయి. బుధవారం నమీబియాతో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే పాక్ తదుపరి దశకు చేరుతుంది. లేదా యూఎస్ఏ అర్హత సాధిస్తుంది.

## టెన్త్ పరీక్షలకు వైభవ్ దూరం




భారత క్రికెట్‌లో సంచలనం సృష్టిస్తోన్న యువ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ.. ఈ ఏడాది జరగనున్న సీబీఎస్ పదో తరగతి పరీక్షలకు దూరంగా ఉండనున్నాడు. క్రికెట్ శిక్షణ, రాబోయే టోర్నీలపై పూర్తిగా దృష్టిసారించాలనే కారణంతోనే వైభవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైభవ్ బోర్డు ఎగ్జామ్స్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పాఠశాల యాజమాన్యం ధ్రువీకరించింది. సదరు స్కూల్ డైరెక్టర్ మాట్లా డుతూ 'తండ్రితో చర్చించిన తర్వాతే ఈ పరీక్షలకు దూరమవ్వా లని వైభవ్ నిర్ణయించుకున్నాడు' అని పాఠశాల డైరెక్టర్ ఎ.కె.పింటూ తెలిపారు. 'ప్రస్తుతం వైభవ్ ఫోకస్ అంతా క్రికెట్‌పైనే ఉంది. అందుకే ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు వైభవ్ హాజరవడం లేదు. వచ్చే ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తాడు' అని వైభవ్ తండ్రి సంజీవ్ సూర్యవంశీ తెలిపారు.బీహార్‌లోని తాజ్‌పూర్‌లో నివసించే వైభవ్.. అక్కడే మోడెస్టరీ పాఠశాలలో చదువుతున్నాడు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి...ఇప్పటికే వైభవ్ అడ్మిట్ కార్డు జారీ అయింది. అలానే అతనికి పరీక్షా కేంద్రం కూడా నిర్ణయించారు. అయితే, పాఠశాల యాజమాన్యం, అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ మధ్య జరిగిన చర్చల తర్వాత, వైభవ్ ఈ సంవత్సరం పరీక్షలు రాయడం లేదని ధ్రువీకరించారు.

# రుక్మిణితో ఆటా పాటా



ప్రశాంత్ నీల్ –ఎన్టీఆర్ కలయికలో రెడీ అవుతోన్న డ్రాగన్ (వర్కింగ్ టైటిల్)పై కొత్త అప్ డేట్ వినిపిస్తోంది. వచ్చేవారం ఎన్టీఆర్, రుక్మిణి వసంత్ కాంబినేషన్‌లో రొమాంటిక్ సాంగ్ చిత్రీకరణకు మూవీ యూనిట్ ప్లాన్ చేసిందట. ఇప్పటకే జోర్డాన్‌లో యాక్షన్ సీన్స్ చేసిన నేపథ్యంలో.. అక్కడే ఈ సాంగ్ షూట్ చేయనున్నారు. భారీస్థాయిలో, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సినిమాలో యాక్షన్ అద్భుతంగా ఉంటుందట. పైగా ఈ సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ట్రై చేస్తున్నాడు. ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందన్న అంచనాలున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. సినిమాకు రవిబస్రూర్ సంగీతం అందిస్తున్నారు. పాన్–ఇండియన్ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. అనిల్ కపూర్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా జూన్ 25న థియేటర్లలో విడుదల కానుంది.

# చెక్‌బౌన్స్ కేసులో అమీషా..



ఇప్పటికే చెక్‌బౌన్స్ కేసులో నటుడు రాజ్‌పాల్ యాదవ్ తిహార్ జైలులో ఉన్నాడు. అతడు బెయిల్‌మీద జైలునుంచి విడుదలయ్యేలోపే ఇప్పుడు మరో బాలీవుడ్ నటి వివాదంలో చిక్కుకుంది. ఒకప్పటి స్టార్ హీరోయిన్ అమీషా పటేల్‌పై చెక్ బౌన్స్ కేసు నమోదైనట్టు తెలుస్తోంది. అయితే, ఈ అంశంపై ఇన్‌స్టాగ్రామ్ వేదికగా హీరోయిన్ క్లారిటీ ఇచ్చింది. 2017లో నవంబర్ 16న అమీషా పటేల్ మొరాదాబాద్‌లో ఒక పెళ్లి వేడుకలో డాన్స్ చేయాల్సింది. ఇందుకుగాను అడ్వాన్స్‌గా నిర్వాహకుడు పవన్‌వర్మ ఆమెకు రూ. 14.5 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. ఆమె కోసం హోటల్ రూం, ఫ్లైట్ టిక్కెట్స్ కూడా బుక్ చేశాడు. అయితే, ఆమె ఈవెంట్‌కు హాజరు కాలేదు. దీంతో నిర్వాహకుడు తనకు జరిగిన నష్టానికి తిరిగి డబ్బులు చెల్లించాల్సిందిగా అమీషాను కోరాడు. దీంతో మధ్యవర్తుల ద్వారా ఇరు పార్టీలమధ్య ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఆమె అతడికి ఆ డబ్బు చెల్లించేందుకు అంగీకరించింది. మొదట రూ. 10 లక్షలు నగదు రూపంలో చెల్లించింది. మిగతా రూ. 4.5 లక్షలకు చెక్ ఇచ్చింది. కానీ, ఆ చెక్ బౌన్స్ కావడంతో నిర్వాహకుడు వర్మ తిరిగి అమీషాపై కేసు నమోదు చేసినట్టు సమాచారం. ఈ అంశంలో ఇప్పటివరకు ఆమె కోర్టుకు హాజరుకాకపోవడంతో అమీషా పటేల్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీనిపై అమీషా.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ఇది చాలాకాలం నాటి కేసు అని పేర్కొన్నారు. పవన్ తనపై చేస్తున్న తప్పుడు ఆరోపణల్ని ఎదుర్కొనేందుకు తన న్యాయ వాదుల బృందం ప్రయత్నిస్తోందని క్లారిటీ ఇచ్చారు. తను ఈ అంశంలో నిర్వాహకుడికి పూర్తి డబ్బుచెల్లించినట్లు పేర్కొన్నారు. అయితే, ఎవరి వాదనలో నిజం ఉందో మరికొంతకాలం తర్వాత తేలుతుంది.

# ‘హే బల్‌వంత్’ నాకు ప్రత్యేకం

ఇటీవల ‘లిటిల్ హార్ట్స్’, ‘రాజు వెడ్స్ రాంబాయి’, ‘ఈషా’ వంటి వరుస విజయాలను అందుకున్న సక్సెస్‌ఫుల్ ద్వయం బన్నీ వాస్, వంశీ నందిపాటి తాజాగా నిర్మించిన చిత్రం ‘హే బల్‌వంత్’. గోపీ అచ్చర దర్శకత్వంలో రూపొందిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఫిబ్రవరి 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుహాస్ మంగళవారం మీడియాతో ముచ్చటించారు. సినిమాలో తన పాత్ర గురించి సుహాస్ వివరిస్తూ.. ఇందులో నేను చిన్నప్పటినుంచి బిజినెస్ చేయాలని తపించే కుర్రాడిగా కనిపిస్తాను. తండ్రి చేసే బిజినెస్‌ను నేను టేకాఫ్ చేయాలనుకున్నప్పుడు ఎదురైన పరిణామాలు ఏమిటి? ఆ బిజినెస్ నేపథ్యం ఏంటి? అనే అంశాలను దర్శకుడు చాలా వినోదాత్మకంగా మలిచారు. నా కెరీర్ మొదట్లో షార్ట్ ఫిలింస్‌లో చేసిన తరహా కామెడీ ఈ



సినిమాలో మళ్లీ కనిపిస్తుంది అని సుహాస్ అన్నారు. నా కెరీర్‌లో ఓకే అయిన వెంటనే షూటింగ్ పూర్తి చేసుకుని, త్వరితగతిన విడుదలకు సిద్ధమైన సినిమా ఇది. తక్కువ వర్కింగ్ డేస్‌లో పూర్తి చేసినప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. మళ్లీ నా కెరీర్‌లో ఇంత ఫాస్ట్‌గా ఒక సినిమా జరుగుతుందా? అనిపించేంత వేగంగా ప్రాజెక్ట్ పూర్తయ్యింది అని పేర్కొన్నారు. ఈ సినిమా నాకు తప్పకుండా విజయాన్ని అందిస్తుందనే నమ్మకం ఉంది అని ధీమా వ్యక్తం చేశారు. ఇక తమిళ చిత్రం ‘మందాడి’లో మెయిన్ విలన్‌గా నటిస్తున్నట్లు సుహాస్ వెల్లడించారు. ‘అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు’ చూసి ఆ చిత్ర బృందం తనను సంప్రదించారని, ఆ సినిమాలో తన లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంటుందని తెలిపారు. ఇక భవిష్యత్ ప్రాజెక్టుల గురించి చెబుతూ.. ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు బ్యానర్‌లో ఆయన అందించిన కథతో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే తెలుగులో కొన్ని కథలు చర్చల దశలో ఉన్నాయి. త్వరలోనే అవి ఫైనల్ అవుతాయి అన్నారు.

# సైలెంట్ హిట్‌గా ‘నిలవే’

చిన్న చిత్రంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద డీసెంట్ కలెక్షన్లతో దూసుకుపోతున్న చిత్రం ‘నిలవే’. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న విడుదలైన మ్యూజికల్ లవ్ డ్రామా ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం మంగళవారం రామానాయుడు స్టూడియోలో ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ.. “ఈ వాలెంటైన్స్ డేకి విడుదలైన చిత్రాల్లో ‘నిలవే’ సైలెంట్ హిట్‌గా నిలిచింది. హీరో సౌమిత్, హీరోయిన్ శ్రేయాసిలకు భవిష్యత్తులో సూపర్ స్టార్స్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి” అని చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. మరో అతిథి, నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని బాపు బొమ్మతో, విశ్వనాథ సత్యనారాయణ కవితతో పోల్చారు. ‘చాలాకాలం తర్వాత మనసుకు హత్తుకునే సినిమా చూశాను. ఇది నేటితరం ‘గీతాంజలి’. దర్శకుడు సాయి విజన్, కళ్యాణ్ సంగీతం సినిమాకు ప్రాణం పోశాయి’ అని కొనియాడారు. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ కూడా వీడియో బైట్ ద్వారా టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# మహేష్ ప్రాజెక్టు సెట్టవుతుందా?

మహేష్‌బాబు నెక్స్ట్ మూవీపై అప్పుడే ఆసక్తికరమైన చర్చలుమొదలయ్యాయి. ముఖ్యంగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో మహేష్ సినిమా చేస్తారనే వార్త సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తోంది. సందీప్ గతంలోనే మహేష్ కోసం ‘డెవిల్’ అనే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని, అది ‘వారణాసి’ తర్వాత పట్టాలెక్కే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక ఈ ప్రెస్టీజియస్ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ నిర్మించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా రాజమౌళితో సినిమా చేసిన హీరో లకు ఆ తర్వాత ఫ్లాపులు వస్తాయనే ఒక ‘సెంటిమెంట్’ ఇండస్ట్రీలో ఉంది. అయితే, సందీప్‌రెడ్డి వంగా వంటి మాస్ పల్స్ తెలిసిన దర్శకుడితో సినిమా చేస్తే మహేష్ ఆ సెంటిమెంట్‌ను ఈజీగా బ్రేక్ చేస్తారని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ కేవలం రూమర్స్ అయిన ప్పటికీ, ఒకవేళ ఈ కాంబో నిజమైతే మాత్రం బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం ఖాయం.



# శివభక్తుడిగా ప్రకాష్‌రాజ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందు తున్న మైథాలజికల్ యాక్షన్‌అడ్వెంచర్ ‘వారణాసి’ నుంచి ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. వర్సటైల్ యాక్టర్ ప్రకాష్ రాజ్ భారీ ప్రాజెక్ట్‌లో ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్టు ఇటీవల ఒక ఈవెంట్‌లో స్వయంగా వెల్లడించారు. తాను రాజమౌళి ‘వారణాసి’లో నటిస్తున్నానని.. ఇందులో తాను ఒక పరమ శివ భక్తుడి పాత్రలో కనిపిస్తానంటూ ప్రకాష్ రాజ్ తెలిపారు. అయితే, ఫిల్మ్‌నగర్ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రకాష్‌రాజ్ ఈ చిత్రంలో మహేష్‌బాబుకు తండ్రి పాత్రలో కనిపిస్తారని, కథను మలుపు తిప్పే కీలకమైన అంశం ఆయన పాత్రతోనే ముడిపడి ఉంటుందని తెలుస్తోంది. మహేష్‌బాబు, ప్రకాష్ రాజ్ కాంబినేషన్ గతంలో ‘ఒక్కడు’, ‘దూకుడు’, ‘మహర్షి’వంటి సినిమాల్లో మ్యాజిక్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం అడ్వెంచరర్ ‘రుద్ర’గానే కాకుండా, రామాయణ నేపథ్యమున్న ఒక ప్రత్యేక ఎపిసోడ్‌లో మహేష్ శ్రీరాముడిగా కనిపించనున్నాడు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా ఈ చిత్రాన్ని 2027, ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.



